


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

జగన్ ముందు బకాసురుడు కూడా తక్కువే. చరిత్రలో ఉన్న రాక్షసులందరినీ మించిన రాక్షసుడు. మనం మారకపోతే జీవితాలు మారవనే వాస్తవం కొంతమంది గ్రహించారు. వాస్తవాన్ని గ్రహించే వైసీపీ నేతలు టీడీపీ వైపు మొగ్గుచూపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడితే రాష్ట్రం గెలిచినట్లని చెబుతున్నా గత ఐదేళ్ల కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరుగా మార్చేశారు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## ఐదేళ్ల మన కష్టం

# బూడిదపాలు

అమరావతిని అటకెక్కించారు, పోలవరాన్ని పడుకోబెట్టారు

మద్య నిషేధమన్నారు.. లక్ష కోట్ల మద్యం అమ్మారు

వచ్చే ఎన్నికల్లో జగన్ ఓడాలి, రాష్ట్రం గెలవాలి

8

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు | పార్టీలో చేరిన అవనిగడ్డ వైసీపీ నేతలు

అచ్యుతాపురం సెజ్‌లో..

## ఇద్దరు కార్మికుల మృతి

# బాధాకరం

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో అగ్నిప్రమాదంతో ఇద్దరు కార్మికులు మృతి చెందడం బాధాకరమని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలి. ప్రమాదాల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

## చెప్పిందేమిటి.. చేస్తున్నదేమిటి జగన్‌రెడ్డి?



7

- మాటలకు చేతలకు కుదరని పొంతన
- రైతులకిచ్చిన హామీలన్నీ హుళక్కే
- 40 హామీల్లో అమలు కానివి 39
- 99 శాతం అమలు చేశామని గొప్పలు



## ప్రజల కష్టాలు తీర్చేందుకే

# భవిష్యత్తుకు గ్యారంటీ!

- టిడిపి అధికారంలోకి వచ్చాక నెల్లూరు జిల్లాలోకి గూడూరు
- జగన్ వెంట ఉన్న ఎమ్మెల్యేలంతా 420లే!
- ఆరోగ్యశ్రీని పటిష్టం చేసి పేదలకు మెరుగైన సేవలందిస్తాం
- రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్

4

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1868.3 కి.మీ. | 30-6-2023 నడిచిన దూరం: 15.3 కి.మీ. |
| --- | --- | --- |

## గూడూరు నియోజకవర్గంలో...

# విజయవంతంగా యువగళం!

- సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో యువనేతకు ఘనస్వాగతం
- నేడు ముత్తుకూరులో బహిరంగసభలో ప్రసంగించనున్న లోకేష్



గూడూరు: గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 5రోజులపాటు హెూరెత్తించిన యువగళంపాదయాత్ర శుక్రవారం రాత్రి సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది.కృష్ణపట్నం దక్షిణద్వారం వద్ద యువగళం పాదయాత్ర సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది.మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. యువనేతపై పూలవర్షం కురిపిస్తూ బాణా సంచామోతలతో హెూరెత్తించారు.అడుగడుగునా సర్వేపల్లి ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వరగలి నుంచి ప్రారంభమైన 142వ రోజు యువగళం పాదయాత్ర... విజయవం తంగా సాగింది. వరగలిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన యువనేత లోకేష్ అక్కడి ప్రజలసాధక బాధకాలు తెలుసుకున్నారు.వరగలి, లింగవరం,సింహపురి పవర్ ప్లాంట్, తమ్మినపట్నం, గుమ్మలదిబ్బ, కృష్ణపట్నం దక్షిణద్వారం మీదుగా గోపాలపురం విడిది కేంద్రానికి చేరుకుంది.142వరోజు యువనేతలోకేష్ 15.3కి.మీ. దూరం పాదయాత్రచేశారు.ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 1868.3కి.మీ. పూర్తయింది. సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు బహిరంగ సభలో శనివారం యువనేతలోకేష్ ప్రసంగించనున్నారు.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

**మాకు ఇళ్లు ఇవ్వడం లేదు: ఎన్.ప్రసాద్, తమ్మినపట్నం**

వైసీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. మమ్మల్ని పోర్టు అధికారులు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని వేధిస్తున్నారు. 300కుటుంబాలు నివాసం ఉంటున్నాం. నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ ఇస్తామనే పేరుతో మావద్ద ఉన్న పట్టాలను పోర్టు అధికారులు సంతకాల పేర్లతో లాగేసుకున్నారు. కేవలం 10మంది మాత్రం ఇవ్వకుండా అలాగే ఉంచుకున్నారు. మాకు ప్యాకేజీ ఇవ్వకపోగా పోలీసులు, అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు.

**రికార్డుల్లో పేర్లు మార్చేశారు!: మస్తానయ్య, తమ్మినపట్నం**

మా పూర్వీకుల నుండి మా దళితవాడ కింద 360 ఎకరాలు ఉంది. దీన్ని మేం సాగుచేసుకుంటూ వస్తున్నాం. ప్రస్తుతం జీడి మామిడి పంట ఉంది. ఏపీఐఐసీ అధికారులు మా భూమిని దౌర్జన్యంగా లాగేసుకున్నారు. మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అడంగల్ లో గతంలో ఈ భూములు మా పేరుమీద కనిపించేవి, నేడు ఏపీఐఐసీ పేరు కనిపిస్తోంది. ప్రశ్నించిన వారిపై వైసీపీ నాయకులు వేధింపులకు గురిచేస్తున్నారు. సంక్షేమ పథకాలు నిలిపేస్తున్నారు. మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం లేదు.

**మా పంచాయతీకి పన్నులు చెల్లించడం లేదు: రాజేష్, తమ్మినపట్నం**

మా పంచాయతీ పరిధిలో కృష్ణపట్నం పోర్టులో 6 బెర్తులున్నాయి. మా గ్రామ పంచాయతీకి పోర్టు వారు పన్నులు చెల్లించాల్సి ఉంది. కానీ అధికారపార్టీ నాయకులు, పోర్టు అధికారులు కుమ్మక్కై మా గ్రామానికి అన్యాయం చేస్తున్నారు. మా గ్రామానికి ఎటువంటి పన్ను చెల్లించకపోవడంతో కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉండటం లేదు.

**ప్రాథమిక పాఠశాలకు వసతులు లేవు: రంగమ్మ, తమ్మినపట్నం**

మా గ్రామంలో మెయిన్ రోడ్డును ఆనుకుని మండల పరిషత్ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో సుమారు 50మందికి పైగా పిల్లలు చదువుతున్నారు. ఈ పాఠశాలకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. ట్యాప్ కనెక్షన్ లేదు. మరుగుదొడ్లు శిథిలావస్థ స్థితిలో ఉన్నాయి. డోర్లు విరిగిపోయి ఉన్నాయి. పిల్లలు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. పిల్లలు ఆడుకునేందుకు ఎలాంటి ఆట స్థలం లేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పిల్లలకు ఆట వస్తువులు కూడా ఇవ్వడం లేదు.

**మాకు స్కూటీలు ఇవ్వడం లేదు!: తాని మస్తానయ్య, వరగలి గ్రామం**

నేను పుట్టుకతో దివ్యాంగుడను. టీడీపీ హయాంలో మాకు మూడు చక్రాల స్కూటీలు కూడా ఇచ్చారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకోవడంలో విఫలమయ్యాను. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మూడు చక్రాల స్కూటీ అడుగుతూనే ఉన్నాను. కనీసం ట్రై సైకిల్ కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఉన్న ట్రై సైకిల్ పాడైపోయింది. ఎక్కడికైనా వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ఎవరో ఒకరిపై ఆధారపడాల్సి వస్తోంది.



చైతన్యరథం

## ప్రజల కష్టాలు తీర్చేందుకే

# భవిష్యత్తుకు గ్యారంటీ!





- టిడిపి అధికారంలోకి వచ్చాక నెల్లూరు జిల్లాలోకి గూడూరు
- జగన్ వెంట ఉన్న ఎమ్మెల్యేలంతా 420లే!
- ఆరోగ్యశ్రీని పటిష్టం చేసి పేదలకు మెరుగైన సేవలందిస్తాం
- రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్

గూడూరు: జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకున్నాను, మీ కష్టాలు తెలుసుకున్న తర్వాత భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వరగలి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్ గ్రామస్తులతో మాట్లాడి వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా జగన్ పాలనలో ప్రజలు నరకయాతన పడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, చెత్త పన్ను, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు, ఇంటి పన్ను పెంచి ప్రజల్ని పీడిస్తున్నాడు. మహిళల కష్టాలు చూసిన తరువాత టిడిపి మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించింది. అడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకి రూ.1500ఇస్తాం. దీపం పథకం కింద ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. తల్లికి వందనం పేరుతో పిల్లల చదువు కోసం రూ.15వేలు అందిస్తాం. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30వేలు ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రతినెలా నిరుద్యోగులకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందిస్తాం.

### ఉచితంగా ఇళ్లు కట్టిస్తానని జగన్మోసం!

ఎన్నికల ముందు జగన్ ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తాం అని చెప్పి మోసంచేశాడు. ఇప్పుడు ఇళ్లు కట్టకపోతే స్థలం వెనక్కి లాక్కుంటున్నాడు. జగన్ ప్రభుత్వం మూడు లక్షల పట్టాలు వెనక్కి తీసుకుంది. వెయ్యి రూపాయల దివ్యాంగుల పెన్షన్‌ని మూడు వేలు చేసింది చంద్రబాబునాయుడు. స్కూటర్లు కూడా అందించింది టిడిపి. జగన్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ ఇవ్వడం లేదు.కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదు.స్కూటర్లు కూడాఇవ్వలేదు.రూ.200 వందల పెన్షన్‌ని రూ.2వేలు చేసింది చంద్రబాబు గారు. జగన్ నాలుగేళ్లలో పెన్షన్ పెంచింది కేవలం రూ.750 మాత్రమే.

### రౌడీల చుట్టూ రౌడీలే ఉంటారు!

రౌడీ చుట్టూ రౌడీలు ఉంటారు. 420ల చుట్టూ 420లు ఉంటారు.28 కేసుల్లో 420జగన్. ఏపి సిఎం జగనే 420...అయన చుట్టూ ఉన్న ఎమ్మెల్యేలు కూడా 420లే. గూడూరులో సిలికాశాండ్ దోచుకొని ప్రకృతిని విధ్వంసం చేశారు. వీరి అవినీతి వలన ప్రజల పై విపరీతమైన భారం పడుతుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నేతల అవినీతి పై సిట్ తో విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైసిపి నేతలు దోచుకున్న సొమ్ము రికవరీ చేసి ప్రజాసంక్షేమానికి ఖర్చుచేస్తాం.

### బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!

బిసిల రక్షణ కోసం ప్రత్యేక బిసి రక్షణ చట్టం తీసుకొస్తాం. అభివృద్ధి, సంక్షేమం సైకిల్‌కి రెండు చక్రాలు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.జగన్ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలు విభజించింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరుని నెల్లూరు జిల్లాలో కలుపుతాం. చంద్రన్న భీమా ప్రారంభించింది టిడిపి. ప్రమాదంలో మరణించినవారి కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ.5 లక్షలు సహాయంఅందించాం.జగన్ ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ గా మార్చేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ ని పటిష్ఠ పరుస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పిస్తాం.

### ఇంఛార్జ్ పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ

వరగలిగ్రామంలో సిసి రోడ్లు,ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసింది టిడిపి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలో ఒక తట్టమట్టి ఎత్తలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనేమళ్లీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.

### వరగలి గ్రామస్తులు మాట్లాడుతూ....

ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం రావడంలేదు. స్థానిక ఎమ్మెల్యే కోట్లు దోచుకున్నాడు అని వైసిపి నాయకులే చెబుతున్నారు. వాళ్ళని పక్కన పెట్టి వేరే వాళ్ళకి టికెట్ ఇస్తున్నాం అంటున్నారు. ఆయన చేసిన తప్పులు వైసిపికి వర్తించవా? మా దగ్గర దోచుకోవడానికి కిడ్నీలు, రక్తం తప్ప ఏమి మిగలలేదు. జగన్ ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని దెబ్బతీశాడు. డ్రైవర్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. గ్రామాల్లో పేదలకు ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. నాన్ ఫిషర్ మ్యాన్ ప్యాకేజ్ అందడం లేదు. గూడూరుని నెల్లూరు జిల్లా లో కలపాలి. గ్రామంలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నాం.





# యువతకు మెరుగైన ఉద్యోగాలు లభించేలా కృషిచేస్తాం



గూడూరు నియోజకవర్గం వరగలి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 15ఏళ్లుగా సింహపురి, మధుకాన్ పవర్ ప్లాంట్లు ఉన్నాయి.పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అందులో మాకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినిలబెట్టుకోలేదు. ఉన్నవాళ్లను కూడా కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకుని, కాంట్రాక్టు కాలం ముగిసిన వెంటనే బయటకు పంపేస్తున్నారు. ప్రమాదాలు జరిగినపుడు మా గ్రామానికి అంబులెన్సులు సకాలంలో రావడం లేదు. బీటెక్, డిగ్రీ చదువుకున్న వాళ్లను కూడా రోజువారీ కూలీలుగా తీసుకుని నెలకు రూ.6 వేలు వేతనం మాత్రమే ఇస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

## నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్‌రెడ్డిపాలనలో యువత భవిష్యత్తు సర్వనాశనమైంది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీపై జగన్ మాట తప్పి, మడమతిప్పాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి, 20లక్షల ఉద్యోగాలిస్తాం. అర్హతలను బట్టి యువతకు మెరుగైన ఉద్యోగాలు లభించేలా కృషిచేస్తాం. వరగలి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం.

## గుమ్మళ్లదిబ్బ గ్రామస్తులు

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం గుమ్మళ్లదిబ్బ గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో మత్స్యకారులకు నేటికీ బోట్లు, వలలు, ఇంజన్ లోన్లు ఇవ్వలేదు. కృష్ణపట్నం పోర్టు వల్ల కాలుష్యం ఎక్కువై, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నాం. గతంలో సముద్రానికి వెళ్లేందుకు మాకు దారి ఉండేది. పోర్టు నిర్మాణం తర్వాత మాకు ఆ మార్గాన్ని మూసేసి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కరోనా సమయంలో అధికార పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం మేం బ్రతికి ఉన్నామా, లేదా అని పట్టించుకోలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యను పరిష్కరించాలి.

## నారా లోకేష్ స్పందిస్తూ...

వైసిపి ప్రభుత్వం వచ్చాక కులానికొక కుర్చీలేని కార్పొరేషన్లను ఏర్పాటుచేసి తీవ్రంగా మోసగించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు, డీజిల్ సబ్సిడీ వంటివి అందజేసి ఆదుకున్నాం.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించి, మత్స్యకారులకు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందజేస్తాం. పోర్టు యాజమాన్యంతో మాట్లాడి గుమ్మళ్లదొడ్డి గ్రామస్తులు ఎదుర్కొంటున్న దారి సమస్యను పరిష్కరిస్తాం.

## తమ్మినపట్నం గ్రామస్తులు

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తమ్మినపట్నం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని హరిజనవాడలో 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాం. గ్రామంలోని కోదండరామస్వామి దేవస్థానం భూమిలో దళితులు, గిరిజనులు 100ఏళ్లకు పైగా నివాసముంటున్నారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం కోసమని 375 ఎకరాలు తీసుకుని మాగ్రామం చుట్టూ ప్రహరీ కట్టారు. మాకు ఎటువంటి ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వలేదు.మాకు ఇంటి పట్టాలు ఇవ్వాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. పోర్టు నిర్మాణ సమయంలో దళితులు, గిరిజనులకు నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజీ కింద రూ.75 వేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు, ప్రతిఇంటికీ రూ.13,500 మాత్రమే ఇచ్చారు. 2019 తర్వాత మాకు ఇంటి పట్టాలు, ప్యాకేజీపై అధికారులు పట్టించుకోలేదు. వైసీపీ పాలనలో మా ముఖం చూసేవారు లేరు.మీరు అధికారంలోకి వచ్చాక మాసమస్యల్ని పరిష్కరించాలి.

## నారా లోకేష్ స్పందిస్తూ...

ప్రధానమైన పరిశ్రమలు, పోర్టుల నిర్మాణ సమయంలో నిర్వాసితులకు పునరావాసం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.తమ్మినపట్నం గ్రామస్తులకు పునారావసం, పరిహారంపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చాక తమ్మినపట్నం గ్రామస్తులకు ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరుచేస్తాం.పోర్టుయాజమాన్యంతో మాట్లాడి పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటాం.











# మార్పు కోసం యువగళం

చైతన్యరథం



















చైతన్యరథం

# చెప్పిందేమిటి.. చేస్తున్నదేమిటి జగన్‌రెడ్డీ?



- మాటలకు చేతలకు కుదరని పొంతన
- రైతులకిచ్చిన హామీలన్నీ హుళక్కే
- 40 హామీల్లో అమలు కానివి 39
- 99 శాతం అమలు చేశామని గొప్పలు

ప్రజాస్వామ్య ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అధికారంలోకి వచ్చాక రానున్న ఐదేళ్లలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధితో కూడిన సమగ్ర ప్రగతికి తాము అనుసరించి అమలుచేసే విధానాలు, ఆయా ప్రాధాన్యతలను వాటిల్లో పొందుపరుస్తారు. ఈ మేనిఫెస్టోలను రూపొందించేటప్పుడు ఆయా రాష్ట్రాల సమకాలీన సామాజిక, ఆర్థికాభివృద్ధి సూచికలను పరగణనలోకి తీసుకుని వివిధ రంగాలకు ఇవ్వదల చిన ప్రాధాన్యతలను అందులో సూచిస్తారు.

అధికార, ప్రతిపక్ష పార్టీలు విడుదల చేసే మేని ఫెస్టోలను చాలా వరకు ప్రజలు పరిగణనలోకి తీసు కుంటారు. వారి కష్టనష్టాలు, ఆశయాలు ఏమేరకు వాటిలో ప్రతిబింబిస్తున్నాయో బేరీజు వేసుకుని తగు విధంగా ఎన్నికల్లో ఓట్లు వేయడానికి సూత్రప్రాయం గా సిద్ధమవుతారు. కనుకనే... ఎన్నికల తరుణంలో మేనిఫెస్టోలకు ప్రాధాన్యత సంతరిస్తుంది.

ప్రజలిచ్చిన తీర్పు మేరకు అధికారంలో ఉండి మరలా ఎన్నికలు వస్తున్న తరుణంలో అధికార పక్షా లు గతంలో తామిచ్చిన హామీలను ఎంతవరకు నెర వేర్చారు అన్న విషయంపై సహజంగానే చర్చ జరుగు తుంది. నేడు మన రాష్ట్రంలో అదే జరుగుతోంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ ప్రకటించిన మేనిఫెస్టో అమలుపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఈ నెల 29న ఒక శ్వేతపత్రం విడుదల చేసింది.

జగన్‌రెడ్డి బైబిల్ సమానంగా భావించే వైసీపీ మేనిఫెస్టోలో 'నవరత్నాలు' అత్యంత ప్రధాన అంశం. ఈ 9 రత్నాలకు సంబంధించి జగన్ రెడ్డి మొత్తం 40 హామీలిచ్చారు. ఇచ్చిన హామీలు, వాస్తవంలో వాటి అమలును క్షుణ్ణంగా మదింపు చేసిన తెలుగుదేశం పార్టీ జగన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు 39 హామీల అమలు జరగలేదని వెల్లడించింది. కేవలం పింఛన్ల అర్హత వయసును 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గించడం మాత్రమే ముఖ్యమంత్రి చెప్పినట్టు చేశా రని ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం ధ్వజమెత్తింది.

నవరత్నాల మొత్తం 40 హామీల్లో చెప్పిన మేరకు కేవలం ఒక్కటంటే ఒక్కటే చేసి.. తమ మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలుపరిచామని ముఖ్యమంత్రి పదేపదే చెప్పడం పట్ల తెలుగుదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. జగన్ రెడ్డి మాటలకు, చేతలకు ఎలాంటి పొంతన ఉండదన్న వాస్తవాన్ని గుర్తించాలని కోరింది. ఈ 40 హామీల అమలుకు సంబంధించి అమలు వాస్తవాలను తెదేపా విడుదల చేసిన వాస్తవ పత్రంలో వివరించడం జరిగింది.

ఈ వాస్తవ పత్రంలో పొందుపరచిన విషయాలను నేటి నుంచి భాగాలుగా 'చైతన్యరథం' మీకు అందిస్తోంది.

## రైతు భరోసా

**హామీ** : ప్రతి రైతుకు ఏటా రూ.12,500 ఇస్తాం

**అమలు** : అధికారంలోకి వచ్చాక రూ.1000 పెంచి రూ.13,500 ఇస్తామని చెప్పి రాష్ట్ర వాటాగా ఇస్తున్నది రూ.7,500మాత్రమే. టీడీపీ హయాం లో ఇదే పథకాన్ని అన్నదాత సుఖీభవ పేరుతో అమలుచేసి రాష్ట్రవాటాగా రూ.9,000, కేంద్ర వాటా రూ.6,000 కలిపి రూ.15వేలు అందించాం.

**హామీ** : పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లి స్తాం, దీనికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం

**అమలు** : పంటల బీమా ప్రీమియం సమయానికి చెల్లించకుండా, ఈ-క్రాప్ పేరుతో అక్రమాలకు తెరతీశారు. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన పం టలను విస్మరించి, తక్కువ విస్తీర్ణంలో సాగుచేసే పంటలకు నామమాత్రపు బీమా అమలు చేస్తు న్నారు. ప్రత్యేక కార్పొరేషన్ సంగతి విస్మరించి... కేంద్ర పంటల బీమా పథకంలో నుంచి బయట కు, లోనికి గంతులేసి ప్రహసనంగా మార్చారు.

**హామీ** : వడ్డీలేని పంటరుణాలిస్తాం

**అమలు** : టీడీపీ ప్రభుత్వం రూ.3లక్షల వరకు రుణా లపై వడ్డీని డైరెక్టుగా బ్యాంకులకు ఇస్తే జగన్ రెడ్డి మాత్రం ముందు రైతులు వడ్డీకడితే, తర్వాత బటన్ నొక్కుతా అంటున్నారు. టీడీపీ ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు రూ.3లక్షల వరకు అమలు చేస్తే దాన్ని జగన్ రూ.లక్షకు కుదించారు.

**హామీ** : 175 నియోజకవర్గాల్లో 2 లక్షల బోర్లు ఉచితంగా వేయిస్తాం.

**అమలు** : నాలుగేళ్లలో ఈ హామీలో పావు వంతు బోర్లు కూడా వేయించింది లేదు.

**హామీ** : పగటిపూటే రైతులకు 9గంటల ఉచిత కరెంటు

**అమలు** : పగలూ రాత్రి కలిపి 7 గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ అందించలేని దుస్థితి. వ్యవ సాయ మోటార్లకు మీటర్ల పేరుతో ఉచిత విద్యు త్ రద్దుకు సిద్ధమవుతున్నారు.

**హామీ** : ఆక్వా రైతుకు రూ.1.50కే యూనిట్‌ఇస్తాం.

**అమలు** : ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్‌లుగా విభ జించి, లబ్ధిదారులను భారీగా కుదించి, జోన్‌లో లేని రైతులకు యూనిట్‌కు రూ.5.85భారం మోపారు.ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయకుండా, ఫీడ్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు.

**హామీ** : రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం.

**అమలు** : గిట్టుబాటు ధరల్లేక, పంటను కొనేవారు లేక రోడ్లపై పారబోస్తూ, పొలాలు, కాలువల్లో పారేస్తు న్నా స్థిరీకరణ నిధి ఊసే లేదు.

**హామీ** :రూ.4వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేస్తాం.

**అమలు** : హామీ అమలు గాలికి కొట్టుకుపోయింది. నాలుగేళ్లలో 10కి పైగా ప్రకృతి వైపరీత్యాలొచ్చా యి. 50లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే ఏ ఒక్క రైతునీ పూర్తిగా ఆదుకోలేదు. పైగా కేంద్రం ఇచ్చిన ప్రకృతివిపత్తుల సహాయసొమ్మును కూడా ఇతర అవసరాలకు వాడుకున్నారు.

**హామీ** : ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీలు, గోదాములు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు

**అమలు** : నాలుగేళ్లు దాటినా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటి కూడా కట్టిన దాఖలాలు లేవు. మార్కెట్ సెస్‌ను వంద శాతం పెంచి రైతులను దగా చేస్తున్నారు.

**హామీ** : సహకార రంగాన్ని పునరుద్ధరించి, పాడి రైతులకు లీటరుకు రూ.4బోనస్ ఇస్తాం.

**అమలు** : ఒక్క సహకార షుగర్ ఫ్యాక్టరీని గానీ, సహ కార డెయిరీని గానీ పునరుద్ధరించలేదు. హామీకి విరుద్ధంగా ఒంగోలు, చిత్తూరు డెయిరీల రూ.6 వేల కోట్ల విలువైన ఆస్తులను అమూల్ డెయిరీకి దోచిపెట్టారు. రూ.4బోనస్ పూర్తి బోగస్‌గా మార్చారు.

**హామీ** : వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్ ట్యాక్స్, టోల్ ట్యాక్స్ రద్దు

**అమలు** : టీడీపీ హయాంలోనే రద్దు చేయడం జరిగిం ది. ఇంకా జగన్‌రెడ్డి చేసేదేంటి?

**హామీ** : ప్రమాదవశాత్తు మరణించిన, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.7లక్షల పరిహారం,ఇది బ్యాంకుల కైవసం కాకుండా చట్టం తీసుకొస్తాం.

**అమలు** : 3వేల మందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కేవలం 454మందికే పరిహారం అందిం ది. జగన్‌రెడ్డి చెప్పిన ప్రత్యేక చట్టం జాడే లేదు ఇంత వరకు.

# ఐదేళ్ల మన కష్టం బూడిదపాలు



- అమరావతిని అటకెక్కించారు, పోలవరాన్ని పడుకోబెట్టారు
- మద్య నిషేధమన్నారు.. లక్ష కోట్ల మద్యం అమ్మారు
- వచ్చే ఎన్నికల్లో జగన్ ఓడాలి, రాష్ట్రం గెలవాలి
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- పార్టీలో చేరిన అవనిగడ్డ వైసీపీ నేతలు

మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిపించారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఓడిస్తేనే రాష్ట్రం గెలుస్తుందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు సమక్షంలో శుక్రవారం కృష్ణా జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఆయన అనుచరులు, మద్దతు దారులతో కలిసి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని తెలుగుదేశంపార్టీ తప్ప ఎవరూ కాపాడలేరని పార్టీలోకి వచ్చిన సుభాష్ చంద్రబోస్‌ను అభినందిస్తున్నానన్నారు. ఆయనతో పాటు పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటీసిలు, ఇతర నేతలకు అహ్వానం పలుకుతున్నానన్నారు. నేను ఒకటే చెవుతున్నా.... వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడాలి.. రాష్ట్రం గెలవాలి. అప్పుడే ప్రజలకు మంచి జరుగుతుంది. కరుడుగట్టిన నేరస్తుడిని నమ్మి సీఎంని చేసి ప్రజలు మోసపోయారు. నేను నా కోసం కాదు... రాష్ట్రం కోసం ఆలోచిస్తున్నా. పోలవరం పూర్తిఅయ్యి ఉంటే రాష్ట్రం సుభిక్షం అయ్యేది. తెలంగాణకు హైదరాబాద్ ఉన్నట్లు... మనకు అమరావతి ఉండాలని ప్రయత్నించాను. రాజధాని కోసం భూములు తీసుకున్నాం...నిర్మాణాలు మొదలు పెట్టాం. జగన్ మూడు రాజధానులు అని అమరావతిని ఆపేశాడు.విశాఖను ఎంతనాశనంచేశాడో చూశాం కదా అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి పూర్తి అయ్యి ఉంటే మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవి... కానీ నేడు ఆ పరిస్థితి లేదు. కృష్ణా డెల్టాకు నీటికష్టాలు లేకుండా పట్టిసీమ కట్టాను. పోలవరం కట్టడానికి 5 ఏళ్లు పడుతుందని ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసి నీళ్లు ఇచ్చాను. నేను తెచ్చిన పట్టిసీమ నీళ్లు తాగారు కానీ నన్ను మీరు మరిచిపోయారు. కృష్ణ, గోదావరి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు అని ప్రణాళికలు సిద్ధం చేశాం. ఒక అసమర్థుడు, అవినీతి పరుడు సిఎం అయితే ఏమవుతుందో పోలవరం చూస్తే అర్థం అవుతుంది. పోలవరంలో నిర్మాణ సంస్థలను, అధికారులను మార్చి ప్రాజెక్టుకు నష్టం చేశారు. డయాఫ్రం వాల్, గైడ్ బండ్ దెబ్బతిన్నాయి...దీనికి కారణం ఏంటి. 5 ఏళ్లు మనం పడిన కష్టం అంతా బూడిదపాలు అయ్యింది. పోలవరం పోయింది...అమరావతి పోయిందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఒక్క రోడ్డుకూడా బాలేదు.... నేషనల్ హైవేలు ఎలా ఉన్నాయి... రాష్ట్ర రహదారులు ఎలా ఉన్నాయి.. చూడండి. వాతావరణ పరంగా మన దగ్గర ఎండలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని సోలార్ ఎనర్జీగా ఉపయోగించుకుంటే విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదు. ఇది గమనించే నాడు సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది. మనం అధికారంలో ఉండి ఉంటే విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉండేది కాదు. సోలార్ విద్యుత్ ద్వారా మోటార్ దగ్గరే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. సోలార్ విద్యుత్‌ను మళ్లీ ప్రోత్సహించి ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చేస్తాం. ఈ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టి.....రైతులకు ఉరితాళ్లు వేసింది. రాష్ట్రంలో వైసీపీకి అధికారంతో బాగుపడింది ఒకే ఒక్కడు..అదే జగన్. నాడు మద్య పాన నిషేదం అన్నారు...లక్ష కోట్ల మద్యం అమ్మారు...ఈ సీఎంను ఏమనాలి? మద్యం షాపుల్లో ఆన్లైన్ పేమెంట్లు ఎందుకు అనుమతించడం లేదు? ఇలాంటి సీఎంను ఓడించడానికి...అన్ని వర్గాలు కలిసి రావాలి. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి. సైకో పోవాలి....సైకిల్ రావాలి. అప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. కార్యక్రమంలో అవనిగడ్డ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు.



# విశాఖ తూర్పులో 40 వేల ఓట్ల తొలగింపు

## ఫిర్యాదు చేసిన టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు

వెలగపూడి : విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిశారు. విశాఖలో వేల సంఖ్యలో ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు చేశారు. తక్షణమే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 2019 నుంచి 2023 వరకూ ఓటర్ల జాబితాలో 40 వేల ఓట్లు తొలగించేశారని రామకృష్ణ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి, జూన్ నెలల్లో ఎన్నికల సంఘం దృష్టికి ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు చేశామన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఇచ్చిన తప్పుల తడక నివేదికపైనా ప్రస్తుతం ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశామని తెలిపారు. 40 వేల మంది ఓట్లు కోల్పోతే 222 మంది ఓట్లను మాత్రమే తొలగించామని విశాఖ జిల్లా కలెక్టర్ నివేదిక ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వారందరికీ తిరిగి ఓటు కల్పించమని ఎన్నికల సీఈఓను కోరామన్నారు. వారందరూ విశాఖలో స్థిర నివాసం ఉంటుంటే తాత్కాలిక నివాసం అని కలెక్టర్ ఎలా నివేదిక ఇస్తారని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్ని ఓట్లను తొలగించారనే విషయాన్ని ఎన్నికల ప్రధానాధికారికి వివరాలు ఇచ్చామన్నారు.



# రైతులు ఉచితంగా ఇచ్చిన భూములు జగన్ జాగీర్ కాదు?

రాజధాని అమరావతి అభివృద్ధికి రైతులు ఇచ్చిన 34 వేల ఎకరాల్లో పారిశ్రామిక అవసరాలకోసం కేటాయించిన భూములను పేదలకు పంపిణీ చేసి, ఇళ్ళు నిర్మించి ఇవ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించడంలేదు.కానీ దానికంటే ముందు అమరావతిని అభివృద్ధి చేయాల్సివుంది. అమరావతి ఒక నాయకుడి కలల రూపంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందడాన్ని భరించలేక దుర్మార్గమైన ఆలోచనతో పేదలకు ఇళ్ళ స్థలాలు,ఇళ్ళు అనే కపట నాటకంతో అమరావతికి మరణ శాసనం రాస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం రూపొందించిన అమరావతి మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా ఉచితంగా భూములిచ్చిన తమకు కౌలు కూడా సక్రమంగా చెల్లించకుండా, కనీసం తమ వాటాగా ఇవ్వాల్సిన ప్లాట్ల ను అభివృద్ధి చేసి తమకు అప్పగించ కుండా, రైతుల భూమిలో మరొకరికి స్థలాలు కేటాయించి,ఇళ్ళు కట్టించి ఇవ్వడానికి తాము ఉచితంగా ఇచ్చిన భూములు జగన్ రెడ్డి జాగీర్ అనుకొంటున్నారా? అంటున్నారు రైతులు.నిజంగా మీకు పెదలపై అంత ప్రేమ వుంటే ఇడుపుల పాయల ఆక్రమించుకొన్నవందల ఎకరాల అసైన్డ్ భూముల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇవ్వ వచ్చు కదా? అంటున్నారు రైతులు .రాజధాని నిర్మాణం కొరకు 2014లో గత తెలుగుదేశం ప్రభుత్వం 24వేల మంది రైతుల నుంచి 34,385 ఎకరాల భూమిని సమీకరించి సిఆర్‌డిఎకు అప్పగించింది. ల్యాండ్ పూలింగ్ చట్టం ద్వారారాజధాని నిర్మాణానికి రైతులు భూములు ఇచ్చారు.రైతుల భూములు ఇచ్చి8 ఏండ్లు దాటినా రైతులకు ప్లాట్లు ఇవ్వలేదు.ల్యాండ్ పూలింగ్ చట్టప్రకారం మూడేళ్లలో రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వాలి. కానీ రైతులకు ఇంతవరకు ప్లాట్లు ఇవ్వలేదు.సి ఆర్ డిఏ చట్టం ప్రకారం అప్పటి ప్రభుత్వం చేసుకొన్నఒప్పందం ప్రకారం రైతులకు తగిన న్యాయం చెయ్యాల్సి వుంది.స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు తగిన బెనిఫిట్స్ ఇవ్వడానికి గాను సిఆర్డీఏకు, రైతులకు మధ్య నెగోషియేటెడ్ సెటిల్మెంట్ జరిగింది. 9.14ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా ఉంది.సెంట్రల్ యాక్ట్ కు అనుగుణంగానే అప్పటి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిఆర్డీఏ యాక్ట్ ను తీసుకువచ్చింది, సిఆర్డీఏ యాక్ట్ ప్రకారమే రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ జరిగింది.సి ఆర్ డి ఏ చట్టం ప్రకారం ఉచితంగా భూమి ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయాలి .అంతేకాదు రైతులు ఇచ్చిన భూములను రాజధాని అవసరాలకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించరాదని, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా మాస్టర్ ప్లాన్ మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని గతంలో హైకోర్టు తీర్పు చెప్పింది. రైతులకు ప్లాట్లు నిబంధనల మేరకు అభివృద్ధి చేసి కోర్టు తీర్పు ప్రకారం సకాలంలో ఇవ్వాల్సి వుంది. కానీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నా రాజ్యం ,నా ఇష్టం నేను చేసిందే న్యాయం అన్న విధంగా హద్దులు దాటిన అహంకారంతో వ్యవహరిస్తూ రాజధాని రైతులు పట్ల కక్షపూరితంగా,కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ అమరావతిపై,రైతుల పై కాల కూట విషం చిమ్ముతున్నారు.

రాజధానిలో ఎనిమిదేళ్ల క్రితం భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతుల ప్లాట్ల అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం పట్టించుకో కుండా



ఈ ప్రాంతంలో 50 వేల మందికిపైగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి రైతులను దారుణంగా దగా చేసింది జగన్ ప్రభుత్వం. దీంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ మా భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్ ఏమిటో అర్ధం కావడం లేదని గగ్గోలు పెడుతున్నారు. రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి భూ సమీకరణలో తిరిగి సిఆర్‌డిఎకు భూములు ఇచ్చిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.రాజధానికి భూములు ఇచ్చిన రైతులను,అమరావతిని నాశనం చెయ్యడానికి జగన్ రెడ్డి ఆర్ 5 జోన్ తెచ్చి,రాజధాని అంశం పై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తుండగా పేదలకు ఇళ్ల పట్టాలు పంచడం దారుణం. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చెయ్యకుండా ఈ విధంగా చెయ్యడం చట్ట విరుద్ధం. పేదలకు సెంటు భూమి పంపిణీ పేరుతా ప్రభుత్వం దాదాపు 1,400 ఎకరాల్లో యుద్ధ ప్రాతిపదికన 25 లే అవుట్లను ఏర్పాటు చేసింది.మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో చూపించిన ఆసక్తి తమ ప్లాట్ల అభివృద్ధిపై చూపడంలేదని 29 గ్రామాల రైతులు వాపోతున్నారు. భూములు కోల్పోయిన వారిలో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువ మంది ఉన్నారు. వీరిందరికి మూడేళ్లలో అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లను అప్పగించాల్సి ఉంది.టీడిపి ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్ కొనసాగింపుగా నవనగరాలు ఏర్పాటై, తమకు అభివృద్ధి చేసిన ప్లాట్లను అప్పగిస్తే తమ ప్లాట్లకు మంచి ధరలు వచ్చి ఉండేదని రైతులు అంటున్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. టెక్నాలజీ సిటీ కోసం కేటాయించిన భూముల్లో 1400 ఎకరాలు తీసుకుని 50,వేల ఇళ్ల నిర్మాణం చేపడితే తమ ప్లాట్లకు ధరలు ఎలా వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జగన్ ప్రభుత్వం కావాలనే రాజధాని అమరావతిని ధ్వసం చెయ్యాలనే దుర్బుద్ధితోనే ఎలక్ట్రానిక్ సిటీ, పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన భూముల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించి,ఇళ్ల నిర్మాణానికి పూనుకొన్నది. రాజధాని మాస్టర్ ప్లాన్‌ను విచ్ఛిన్నం,విధ్వంసం చెయ్యడం ద్వారా రాజధాని అమరావతిని నామరూపాలు లేకుండా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ కుట్రగా కనిపిస్తుంది. కోర్టు వివాదంలో ఉన్న ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అడిగిందే తడవుగా కేంద్రం ఆగ మేఘాల మీద ఇళ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది.రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరం. అమరావతిలో చేపట్టే 47 వేల ఇళ్లకు ఢిల్లీలో జరిగిన సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అనుమతి ఇచ్చింది.జగన్ ప్రభుత్వం ఇలా అడిగిన వెంటనే కేంద్రం అలా ఆమోదం తెలిపింది. అమరావతి మాస్టర్ ప్లాన్ విధ్వంసం చెయ్యడానికి పూనుకొన్నరాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అన్నివిధాలా సహకారం అందిస్తుంది.దీంతో దాదాపు నాలుగేళ్లుగా రాజధాని రైతులు చేస్తున్నఅలుపెరుగని పోరాటానికి అర్ధం లేకుండా పోయింది. ఇన్నాళ్లు రాజధానికి,తమపోరాటానికి బిజెపి నాయకులు ఇచ్చిన మద్దతు ఒక కపట నాటకమని, పచ్చిబూటకమని తేలిపోయిందని, బిజెపి కూడా తమని మోసం చేసింది అంటున్నారు రైతులు. ఆగమేఘాల మీద అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని రాజధాని రైతులు మండి పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 148 ప్రాజెక్టుల నుంచి 46,928 మంది పేదలకు కేటాయించిన ఇళ్లను రద్దు చేసి వాటి స్థానంలో అమరావతి ఇళ్ల నిర్మాణానికి అనుమతి తెచ్చారు. కోర్టుల్లో ప్రభుత్వానికి చుక్కెదురైనా ఏదో ఒక రూపంలో ఆర్-5 జోన్ ఏర్పాటు చేసింది. దీనిపై రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంలో కేసు విచారణలో ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మే నెలాఖరులో హడావుడిగా పట్టాలు పంపిణీ చేసి వాటిలో ఇళ్ల నిర్మాణానికి ఆగమేఘాల మీద చర్యలు చేపట్టి జూలై 8వ తేదీన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా పలు లే అవుట్లలో ఇప్పటికే రోడ్లు, మెరక తదితర మౌలిక సదుపాయల కల్పన చేపట్టారు. దీంతో రాజధాని రైతులు ఆవేదనకు అంతే లేకుండాపోయింది. ఇన్నాళ్లు సుప్రీంకోర్టులో విచారణ ఉన్న కారణంగా ఇళ్లకు కేంద్రం రుణాలు మంజూరు చేయదని రైతులు భావించారు. కానీ రాష్ట్రం అడిగిందే తడవుగా కేంద్రం ఆగమేఘాల మీద గృహ రుణాలు మంజూరు చేసింది. అమరావతి విధ్వంసానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణం సహకారం అందించడం బాధ్యతారాహిత్యం అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాని శంకుస్థాపన చేసిన రాజధాని విధ్వంసానికి పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్నికేంద్రం నిలువరించాల్సింది పోయి సహకరించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూపొందించిన అమరావతి మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా ఉచితంగా భూములిచ్చిన రైతులకు కౌలు కూడా సక్రమంగా చెల్లించకుండా కనీసం తమ వాటాగా ఇవ్వాల్సిన ప్లాట్ల ను అభివృద్ధి చెయ్యకుండా రైతుల భూమిలో మరొకరికి స్థలాలు కేటాయించి,ఇళ్ళు కట్టించదానికి తాము ఉచితంగా ఇచ్చిన భూములు జగన్ జాగీర్ కాదు అంటున్నారు రైతులు.

# కాపుల ద్రోహి జగన్, కాపుల నిజమైన నేస్తం చంద్రబాబే

- కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల్లోని ప్రముఖులను భయపెట్టి లొంగదీసుకోవాలనుకుంటున్నారు
- ఆయా వర్గాలన్నీ తనతో ఉన్నాయని నమ్మించే దుష్ట ఆలోచనలో జగన్
- ఎన్ని కుట్రలు చేసినా కాపు జాతిని లొంగదీసుకోలేరు
- టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి పాలన కక్షలు, కార్పణ్యాలు, కేసులు, వేధింపులు, దాడులే పరమావధిగా సాగుతోందని శాసనసభలో టీడీపీ ఉపనేత నిమ్మల రామానాయుడు విమర్శించారు. కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలే లక్ష్యంగా జగన్ సాగిస్తున్న వేధింపుల పర్వం పతాకస్థాయికి చేరిందని, రాష్ట్రంలో నూటికి 70శాతం మంది జగన్ పాలనను వ్యతిరేకిస్తుంటే, కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులు 99 శాతం వ్యతిరేకిస్తున్నారని జగన్‌కు ఐప్యాక్, ఇంటిలిజెన్స్ నివేదికలు అందాయని తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడతూ.. ఐప్యాక్, సొంతపార్టీ, ఇంటిలిజెన్స్ విభాగం ఇచ్చిన నివేదికలను ఆధారం చేసుకొనే కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన పెద్ద వ్యక్తులు,పారిశ్రామికవేత్తలు, వ్యాపారులపై జగన్ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. తన చేతిలోని ప్రభుత్వ విభాగాలు, అధికార వ్యవస్థల్ని మీ పైకి, మీ సంస్థలపైకి ఉసిగొలుపుతానంటూ వారిని బెదిరిస్తున్నారు. తన పార్టీలో ఉండే ఆయా సామాజికవర్గాలవారిని వదిలేసి, ఇతర పార్టీల్లోని వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు.

వారిని నయానోభయానో దారికితెచ్చి, తన పార్టీలో చేర్చుకొని, ఆ వర్గాలన్నీ తనతోనే ఉన్నాయని చెప్పుకోవాలన్న దుష్టఆలోచనలో జగన్ ఉన్నారన్నారు. నంద్యాల జిల్లాలోని విద్యావేత్త శాంతిరాముడికి ఆ జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులన్నాయి. అలాంటి వ్యక్తి ఆర్థికమూలాల్ని దెబ్బతీసి, విద్యాసంస్థలపై దాడులు చేయించి బలవంతంగా తన పార్టీలో చేర్చుకునేందుకు జగన్ ఎత్తుగడలు వేస్తున్నారు. గతంలో టీడీపీలో మంత్రిగా పనిచేసిన పొంగూరి నారాయణను అక్రమ కేసులతో వేధించిన జగన్, ఆయన విద్యాసంస్థలపై అధికారులతో దాడులు చేయించారు. పేపర్ లీకేజ్ ఘటనను తెరపైకి తెచ్చి, కావాలనే దానిలో ఆయన పేరుచేర్చారు. రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని న్యాయస్థానాలు చెప్పినా వినకుండా, నారాయణపై అక్రమ కేసులుపెట్టి వేధించి, మనోవేదనకు గురిచేశారు. ఈ విధంగా కాపు, తెలగ, బలిజ, ఒంటరికులాల్లోని ప్రముఖుల్ని నయానో భయానో దారికితెచ్చుకొని ఆ వర్గాలన్నీ తనవెంటే ఉన్నాయని చెప్పుకోవడానికి జగన్ ఆరాటపడుతున్నారని నిమ్మల విమర్శించారు.

**కాపులకు నిజంగా మేలుచేసింది చంద్రబాబే**

రూ.5 వేల కోట్లతో చంద్రబాబు కాపు కార్పొరేషన్ పెడితే, జగన్ దాన్ని నిర్వీర్యంచేశారని రామానాయుడు చెప్పారు. జగన్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఆ వర్గాలను బెదిరించి, భయపెట్టి దారికి తెచ్చుకోవాలని చూసినా చివరకు ఆయనకు మిగిలేది శూన్యమేనన్నారు. కాపులకు నిజంగా మేలు చేసింది చంద్రబాబునాయుడే. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చంద్రబాబు కల్పించిన 5శాతం రిజర్వేషన్లను జగన్ ఒక్క జీవోతో రద్దుచేశారు. చంద్రబాబు రూ.5వేల కోట్ల తో కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి, కాపు వర్గంతోపాటు, దాని అనుబంధవర్గాల్లోని వారిని ఆదుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం 10వేల కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో 4 రూపాయలు కూడా కాపులకు కేటాయించలేదు. ఆఖరికి కాపుకార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. చంద్రబాబు హయాంలో కాపుబిడ్డలు విదేశీవిద్య పథకంతో చదువుల కోసం విదేశాలకు వెళ్తే, జగన్ వచ్చాక దేశం కాని దేశంలో వారి పరిస్థితి హృదయ విదారకంగా మారిందన్నారు. కాపు యువతకు చంద్రబాబు నెలనెలా రూ.18వేల స్టైఫండ్ ఇచ్చి, ఐ.ఏ.ఎస్., గ్రూప్ -1 వంటి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను ఉచితంగా అందించారు. చంద్రబాబు అందు కోసం ఏర్పాటుచేసిన కోచింగ్ సెంటర్లన్నింటినీ జగన్ మూసేయించారు. కాపు కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొంది చిన్నచిన్న ఉపాధిరంగాల్లో పైకి రావాలని చూసిన కాపు యువత ఆశలపై నీళ్లుజల్లారన్నారు.

**ముద్రగడతో చిలుక పలుకులు పలికిస్తున్నాడు**

ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జోరుపెంచడంతో, జగన్‌కు ఇప్పటికిప్పుడు కాపులపై ప్రేమపుట్టుకొచ్చిందని నిమ్మల ఎద్దేవా చేశారు. ముద్రగడ పద్మనాభం ద్వారా చిలుకపలుకులు పలికిస్తున్న జగన్, తానేదో కాపుల్ని ఉద్ధరించినట్టు అతనితో చెప్పిస్తున్నారన్నారు. రాజంపేట పార్లమెంట్ స్థానం తరతరాల నుంచి బలిజలకే దక్కుతోంది. ఆఖరికి రాజశేఖర్‌రెడ్డి కూడా ఆ స్థానాన్ని బలిజ వర్గానికే ఇచ్చారు. కానీ జగన్ మాత్రం తన వర్గానికి కట్టబెట్టి, బలిజ వర్గాన్ని అవమానించారు. స్వర్గీయ వంగవీటి రంగా హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నవారి వారసుల్ని జగన్ అక్కున చేర్చుకోవడం, రంగాను ఉద్దేశించి గతంలో అనుచితంగా, అసభ్యంగా మాట్లాడి, ఆయన్ని ద్వేషించిన గౌతమ్‌రెడ్డి లాంటి వారికి కీలక పదవులు కట్టబెట్టడం కాపులపై ముఖ్యమంత్రికి ఉన్న ఈర్ష్యాద్వేషాలకు నిదర్శ నమని నిమ్మల అన్నారు. కాపు జాతికి జగన్ చేసిన ద్రోహం, వంచన మాటల్లో వర్ణించలేనిది. అలాంటి వ్యక్తి అధికార బలంతో, కేసులతో భయపెట్టి, కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలను తనవైపుకు తిప్పుకోవాలని చూడటం ఆయనలోని భయానికి నిదర్శనం అని రామానాయుడు తేల్చి చెప్పారు.

# టీడీపీ పట్టణ ఆత్మీయ సమావేశం



రాజాం (చైతన్యరథం): రాజాం నటరాజ కళ్యాణ మండపంలో రాజాం పట్టణ 24 వార్డుల ఆత్మీయ సమావేశం టౌన్ అధ్యక్షులు నంది సూర్యప్రకాష్ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అ సమావేశంలో టీడీపీ ఇంఛార్జి కోండ్రు మురళీమోహన్ గెలుపే లక్ష్యంగా రాజాం 24 వార్డులలో నిరంతరం కృషి చేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రాజాం టౌన్ నాయకులకు సూచించారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తూ జె టాక్సులతో ప్రజల నడ్డి విరిచారన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన బీసీ ఫెడరేషన్లు వెనుక బడినవర్గాలకు నాలుగేళ్లు అయినా ఉపయోగం లేకుండా పోయాయన్నారు. కేవలం బీసీ ఫెడరేషన్లు అప్పులు తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నం నాయుడు, కార్యదర్శి శాశపు. రమేష్ కుమార్, పొట్నా.చిట్టిబాబు, బి.వెంకటరావు, జి.టి.నాయుడు, ఎస్.జగన్నాథం, ఉత్తరకుమార్, బి.ఉమా, సూరిబాబు, జె.నీలయ్య, పి.చంద్రం, కె.రవీంద్ర మరియు విశ్వబ్రాహ్మణ సాధికారిక బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కన్వీనర్ ముగడ.శ్రీను తదితర 24 వార్డుల బూత్ ఇంచార్జీలు,క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్.. దళిత బాంధవుడు చంద్రన్న

- టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు -



పలమనేరు (చైతన్యరథం): దళిత ద్రోహి జగన్ రెడ్డి. దళిత బాంధవుడు చంద్రన్న అంటూ పలమనేరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. టీడీపీ ఆధ్వర్యంలో ముద్రించిన బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు గిరిబాబు, నాగరాజు, హేమ సుందరం పాల్గొన్నారు.

మీ వార్తలు పంపవలసీ ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం

# హామీల అమల్లో జగన్ 98.5 శాతం విఫలం

**చంద్రబాబు చేసిన అభివృద్ధిని తన ఘనతగా చెప్పుకుంటున్నారు - సిగ్గులేకుండా ప్రజల్ని నమ్మించే ప్రయత్నం**

**- ఈ నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యం - సంక్షేమం పేరుతో ప్రజలకు కోతలు, వాతలే మిగిల్చారు**

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి -**



ప్రజలకు ఇచ్చిన హామీలు దాదాపు 100 శాతం పూర్తి చేసినట్టు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, చెప్పుకుంటున్నారని, అయితే హామీల అమల్లో జగన్ 98.5 శాతం విఫలమయ్యారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి అన్నారు. పాదయాత్ర చేసినప్పుడు, ఎన్నికల సమయంలో జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలపై ఆయన పార్టీ నేతలంతా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకొని, తరువాత మాట్లాడాలన్నారు. అలానే ఈ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని జీవీ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానని జగన్, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు చెప్పడం శుద్ధ అబద్ధం.. పచ్చిమోసమన్నారు. హామీల సంగతి జగన్ ఎప్పుడో మర్చిపోయారు. పోనీ అభివృద్ధి గురించైనా మాట్లాడతారా అంటే అదీలేదు. ముఖ్యమంత్రి అంటే ప్రజలకు తాను ఇది చేశానని, ఇంత సమర్థవంతగా చేసి, ఇంతమంది జీవితాలు బాగుచేశానని చెప్పుకోవాలి. కానీ జగన్ బటన్ నొక్కడం.. బరి తెగించి మాట్లాడటానికే పరిమితమయ్యారు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజల్ని వంచిస్తూ, రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా సర్వనాశనం చేశారని జీవీ రెడ్డి మండి పడ్డారు. కడప స్టీల్‌ప్లాంట్‌కు రెండుసార్లు శంకు స్థాపనలు చేసి, నాలుగేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయలేక పోయారు. తన సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న కడప స్టీల్ ప్లాంట్ సంగతి ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. రాజధాని నిర్మాణాలు గ్రాఫిక్స్ అన్నవారు సిగ్గులేకుండా అమరావతిలో చంద్రబాబు కట్టించిన నిర్మాణాల్లో ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కట్టి, పూర్తిచేసిన వాటికి ప్రారంభోత్సవం చేయడం తప్ప జగన్ ఈ నాలుగేళ్లలో చేసింది శూన్యం. విజయవాడలోని కనకదుర్గ ఫ్లైఓవర్‌ని చంద్రబాబు పూర్తి చేస్తే, దానికి రంగులేసి, తానే కట్టినట్టు జగన్ దర్జాగా రిబ్బన్ కట్ చేశారు. అన్నింటికంటే ముఖ్యమైన రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతిలో జగన్ ఒక్క భవనం కట్టారా? గతంలో చంద్రబాబు కట్టించిన భవనాలన్నీ గ్రాఫిక్స్, మాయ అని దుష్ప్రచారం చేసిన ప్రబుద్ధులంతా సిగ్గులేకుండా నాలుగేళ్లుగా ఆ గ్రాఫిక్స్ లోనే ఉంటూ, ప్రజల్ని రాచి రంపాన పెడుతున్నారు. ఏపీసీఆర్డీఏ, డీజీపీ ఆఫీస్, సచివాలయం, హైకోర్ట్, 200వరకు హెచ్.వో.డీ కార్యాలయాలు, ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్ లకు నిర్మించిన క్వార్టర్లు, పేదల కోసం నిర్మించిన టిడ్కోఇళ్లు ఇవన్నీ చంద్రబాబు కట్టించినవే . జగన్ వచ్చాక కొత్తవి కట్టకపోగా నిర్మాణంలో ఉన్నరోడ్లు, భవనాల్ని పూర్తిగా శిథిలావస్థకు చేర్చారు. నిర్మాణ సామగ్రిని తన పార్టీవారు దొంగతనంగా అమ్ముకుంటుంటే, చోద్యంచూస్తున్నారు. నిర్మాణ పనులు చేస్తున్న సంస్థల్ని, పనివాళ్లను అమరావతి నుంచి తరిమేశారు. ప్రజావేదిక విధ్వంసంతో పరిపాలన ప్రారంభించినప్పుడే జగన్ ఎంతటి విధ్వంసకారుడో ప్రజలకు అర్థమైంది. జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మంత్రులు ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా చంద్రబాబు కట్టించిన భవనాల్లో ఉంటున్నారో వారే చెప్పాలని జీవీ రెడ్డి ప్రశ్నించారు.

### జగన్ నిర్వాకంతో పేదలకు వైద్యం అందడం లేదు

జగన్ 98.5 శాతం హామీలు ఎక్కడ, ఏం నెరవేర్చారో చెప్పాలని జీవీ రెడ్డి నిలదీశారు. ఆరోగ్యశ్రీ కింద పేదలకు రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యమైన ఉచిత వైద్యం లభిస్తోందా? సంవత్సరం నుంచి ప్రభుత్వం తమకు బకాయిలు ఇవ్వడం లేదని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వానికి లేఖలు రాశాయి. నెల, రెండునెలలు అంటే నెట్ వర్క్ ఆసుపత్రులు ఎదురుచూస్తాయి...అంతేగానీ సంవత్సరం పాటు బిల్లులు చెల్లించకుండా ఆపితే పేదలకు వైద్యం అందుతుందా అన్నారు.

### విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి

టీడీపీ ప్రభుత్వంలో గ్రాడ్యుయేట్, పీజీ విద్యార్థులకు ఏ నెలకు ఆ నెల సక్రమంగా, సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ అందిందని జీవీ రెడ్డి చెప్పారు. జగన్ వచ్చాక పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా ఎత్తేశారు. చంద్రబాబు తీసుకొచ్చిన విదేశీవిద్య పథకాన్ని 4ఏళ్ల పాటు ఆపేసిన జగన్, చివర్లో తూతూ మంత్రంగా ప్రారంభించారు. టాప్ యూనివర్సిటీల్లో చదివేవారికే విదేశీవిద్య కింద ఆర్థికసాయం చేస్తామని జగన్ కొత్త మెలిక పెట్టారు. పూర్తిగా యువతకు అన్యాయం చేయడానికే ఇలాంటి చచ్చు నిబంధనలు పెట్టారు. మరోపక్క అమ్మఒడి పేరుతో ప్రాథమిక విద్యాభ్యాసం నుంచే విద్యార్థులకు విద్యను దూరం చేశారు. కళాశాల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజుని తల్లుల ఖాతాల్లో వేయడంతో, వారు సకాలంలో ఆ సొమ్ము కాలేజీలకు కట్టకపోవడంతో నేడు ఇంటర్ నుంచి ఆ పైన చదివే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రాడ్యుయేట్ విద్యార్థులు చాలామంది చదువు పూర్తిచేసుకొని, కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వేలమంది విద్యార్థులు ప్రభుత్వ నిర్వాకంతో రోడ్డునపడే దుస్థితి వచ్చింది. జగన్మోహన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉండి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఉంటే, నేరుగా కళాశాలలకే ఫీజులు ఎందుకు చెల్లించరు? జగన్ తన బిల్డప్ కోసం తీసుకొచ్చిన కొత్తవిధానం పూర్తిగా విఫలమయింది. ఒక్కటీ సక్ర మంగా అమలుచేయకుండా 98.5 శాతంహామీలు అమలు చేశామని ఎలాచెబుతారని జీవీ రెడ్డి ప్రశ్నించారు.

### తలాతోకలేని నిబంధనలతో సామాజిక పింఛన్లలో కోత

సామాజిక పింఛన్లలో కూడా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు తీరని అన్యాయం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని జీవీ అన్నారు. పింఛన్ రూ.3వేలు ఇస్తానన్న జగన్, నాలుగేళ్లలో చచ్చీచెడి కేవలం రూ.750 పెంచారు. అది కూడా సక్రమంగా ఇవ్వకుండా, తలాతోక లేని నిబంధనలతో పింఛన్ దారుల సంఖ్యలో కోత పెట్టారు.

### సాగునీటి రంగం సర్వనాశనం

ఇరిగేషన్ రంగంలో జగన్ చేసింది శూన్యమని జీవీ రెడ్డి అన్నారు. నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం సాగునీటి రంగానికి పెట్టిన ఖర్చు రూ.1000 కోట్లులేదు. అది కూడా కేవలం ప్రాజెక్టుల నిర్వహణ కోసం పెట్టిన ఖర్చే. పోలవరం నిర్మాణానికి కేంద్రం నిధులిస్తుంటే, దాన్ని సక్రమంగా నిర్మించలేక కాపర్ డ్యామ్, గైడ్ బండ్ వాటిని దెబ్బతినేలా చేసి, ప్రాజెక్ట్ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చారు. ప్రాజెక్ట్ పనులు ఆపేసి, నిర్మాణాన్ని గాలికి వదిలేయడం వల్లే కాపర్ డ్యామ్ దెబ్బతిన్నదని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీయే (పీపీఏ) చెప్పింది. టీడీపీ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.55వేల కోట్లని కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే, దానిలో రూ.30వేల కోట్ల వరకు నిర్వాసితుల పునరావాసానికే ప్రతిపాదించింది. అంత వ్యయం కాదని రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, ఇప్పుడు మరలా సిగ్గులేకుండా రూ.2వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపిస్తారా? పోలవరాన్ని నట్టేట ముంచి, జలయజ్ఞం పేరుతో వేలకోట్లు కొట్టేశారన్నారు.

### మూలధన వ్యయం ఈశాన్య రాష్ట్రాలకంటే తక్కువే

రాష్ట్రవ్యాప్తంగా ఖర్చుపెడుతున్న మూలధన వ్యయం జగన్ ప్రభుత్వంలో ఐదారు వేల కోట్ల రూపాయలు కూడా దాటడం లేదని జీవీ అన్నారు. సీఏజీ (కాగ్) నివేదికే ఈ విషయం చెప్పింది. జగన్ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న మూలధన వ్యయం ఈశాన్య రాష్ట్రాలు పెడుతున్నంత కూడా లేదు. అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతే ఏ నాయకుడైనా వెంటనే రాజీనామా చేయాలని గతంలో జగన్ ప్రగల్భాలు పలికాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని సిగ్గు లేకుండా పదవిలో కొనసాగుతున్నాడు? టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చడం తప్ప, నాలుగేళ్లలో జగన్ చేసింది శూన్యమన్నారు.

### బహిరంగ చర్చకు రావాలి

చంద్రబాబు గతంలో మున్సిపల్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే, దానిపై పెద్ద రాద్ధాంతం చేసిన జగన్, తన మీడియాలో మాతృభాషకు మరణశాసనం అని తప్పుడు వార్తలు రాయించారని జీవీ గుర్తు చేశారు. ఇప్పుడు తానేమో పేద విద్యార్థులు ఇంగ్లీష్ చదవకూడదా.. పెద్ద వాళ్లే చదవాలా అంటూ దొంగ ముచ్చట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అందరికీ అమ్మఒడి ఇస్తానన్న జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కరికే ఇస్తానని మాటమార్చారు. ఇచ్చేదానిలో కూడా కోత పెట్టారు. ఇలా ప్రతి పథకంలో కోతలు, ప్రజలకు వాతలు తప్ప జగన్ చేసిందేమీ లేదు. పిల్లలకు ఎప్పటినుంచో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం పెడుతుంటే, దాన్నికూడా తానే పెడుతున్నట్టు జగన్ నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పుకుంటున్నారు. జగన్ 98.5 శాతం హామీలు నెరవేర్చలేదు.. హామీల అమల్లో 98.5 శాతం విఫలమయ్యారు. నోరేసుకొని పిచ్చి వాగుడు వాగడం తప్ప, మంత్రులకు ఒక్క దానిపై అవగాహన లేదు. హామీల అమలుపై ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రిని సవాల్ చేస్తున్నాం. జగన్‌కు దమ్ము, ధైర్యముంటే, టీడీపీ సవాల్‌ని స్వీకరించాలని జీవీ రెడ్డి అన్నారు.

# మద్యం విక్రయాల సొమ్మంతా జగన్ ఖజానాకే

రూ. లక్ష కోట్ల కల్తీమద్యాన్ని విక్రయించారు       మద్యం దుకాణాల ద్వారా 2 వేల నోట్ల చెలామణీ

**టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి**




**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన బంధువులు, బినామీల మద్యం కంపెనీల్లో తయారయ్యే కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ, ప్రజల ప్రాణాలు హరిస్తూ, ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్నారని టీడీపీ అధికార ప్రతినిధి అనం వెంకట రమణారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు సాగిస్తున్న కంపెనీలు, మనుషులతో తనకు ఎలాంటి సంబంధంలేదని ముఖ్యమంత్రి చెప్పగలరా అని నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడతూ.. ఏపీలో మద్యం విక్రయాలతో కొల్లగొడుతున్న సొమ్మంతా వైఎస్ కుటుంబానికే వెళుతోంది అనేది పచ్చి వాస్తవం. ప్రజలు, ప్రతిపక్షాలు, మీడియా ఎంతగా ఈ వ్యవహారంపై గొంతు చించుకుంటున్నా ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నేతలు స్పందించరన్నారు. దీనిపై విచారణ జరిపించేందుకు ముందుకు రారన్నారు.

మాట తప్పను.. మడమ తిప్పను అనే జగన్, అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాకేమో దశల వారీగా మద్యాన్ని నిషేధిస్తామన్నారు. మద్యం సీసా పట్టుకుంటే షాక్ కొట్టేలా వాటి ధరలు పెంచిన జగన్ నిర్వాకంతో, కల్తీ మద్యం తాగి ప్రాణాలు కాపాడుకోవడానికి ఆసుపత్రులకు వెళ్లేవారికి అక్కడ వేసే బిల్లులుచూసి, నిజంగానే పేద, మధ్య తరగతి ప్రజలు షాక్‌కు గురవుతున్నారన్నారు. ఈ మద్యం వ్యాపారంలో రాష్ట్రంలో వచ్చే డబ్బు చాలదన్నట్టు విజయసాయిరెడ్డి, అతని బంధువులకు చెందిన అదాన్ డిస్టిలరీస్ ఢిల్లీలో కూడా వేలుపెట్టి, మద్యం విక్రయాలకు తెరలేపారు. జగన్‌ను నమ్మి ఆఖరికి మాగుంట కుటుంబం కూడా బలైపోయింది. ఆనాడే విజయసాయిరెడ్డి వద్దకు పోవద్దని శరత్‌చంద్రారెడ్డికి చెప్పాను. అతను నా మాట వినకుండా వెళ్లి, ఇప్పుడు జైల్లో ఉన్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదైనా, ఎటు నుంచైనా తన జేబులోకి రావాల్సిందే అంటారు గానీ, ఎవరికీ..ఎట్టి పరిస్థితుల్లోనూ రూపాయి కూడా ఇవ్వరన్నారు.

### వీధికో మద్యం దుకాణం

రాష్ట్రంలో ఫైవ్‌స్టార్ హొటళ్లలో తప్ప, ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తానన్న జగన్‌రెడ్డి, చెప్పిన అబద్ధం మళ్లీమళ్లీ చెప్పి ప్రజల్ని దారుణంగా వంచించారు. వీధికో మద్యం దుకాణం పెట్టి, కల్తీ మద్యం ఎక్కువ ధరకు విక్రయించడమేనా జగన్ రెడ్డీ.. ఫైవ్ స్టార్ హొటళ్లలో మాత్రమే విక్రయించడమంటే అని రమణారెడ్డి ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు లక్షకోట్ల కల్తీ మద్యాన్ని విక్రయించారు. అధికారికంగా తన ప్రభుత్వం ఇచ్చిన లెక్కల్లోనే లక్షకోట్లు అని ఉంది. లిక్కర్ సేల్స్‌లో ఆల్‌ఇండియాలో నంబర్-1గా నిలిచింది. ఇంతటి ఘనకార్యం సాధించినందుకు జగన్‌కు అభినందనలు చెప్పాలా.. ఆడబిడ్డల తాళిబొట్లు తెంపుతున్నందుకు బాధపడాలా అని రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

### మద్యం దుకాణాల ద్వారా ఎన్ని 2వేల రూపాయల నోట్లు చలామణీ

అనధికారికంగా అమ్మిన మద్యం సొమ్మంతా జగన్ ఖజానాకే చేరింది. మద్యం అమ్మకాల్లో నో డెబిట్ కార్డు.. నో క్రెడిట్ కార్డ్.. నో ఫోన్ పే..నో గూగుల్ పే. డబ్బే ముద్దు. ఇలా డబ్బుకు మాత్రమే మద్యం అమ్ముతూ తప్పు చేస్తున్నానని ఎప్పుడూ నీ మనస్సాక్షికి అనిపించలేదా జగన్‌రెడ్డి అని రమణారెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఎక్కడచూసినా అన్నీ 2వేల రూపాయల నోట్లే. 2 వేల రూపాయల నోట్లు రద్దవుతాయని రిజర్వ్ బ్యాంకు ప్రకటించిన తరవాత మద్యం దుకాణాల ద్వారా వాటిని మారుస్తున్నారు. ఏపీ లోని మద్యం దుకాణాల ద్వారా ఎన్ని 2వేల రూపాయల నోట్లు చలామణీ అయ్యాయి.. అవన్నీ ఎటుపోయాయో తక్షణమే కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తేల్చాలి. 2వేల రూపాయల నోట్లపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టి, ఏపీలోని మద్యం దుకాణాల్లో జరిగిన క్రయవిక్రయాల గుట్టుమట్లు బయటపెడితే వేలకోట్ల కుంభకోణం బయటకు వస్తుంది. 2వేల నోట్లు రద్దు చేస్తున్నామనగానే రాష్ట్రంలో మద్యం విక్రయాలు అమాంతం పెరిగాయన్నారు. మద్యపాన నిషేధం హామీ బూటకమని జగన్ ఇప్పటికైనా ఒప్పుకోవాలన్నారు. ఆడబిడ్డలకు చేసిన అన్యాయానికి సిగ్గుతో తలదించుకొని వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి అమ్ముతున్న కల్తీ మద్యం, పిచ్చి మద్యం తాగవద్దని రాష్ట్రవాసులకు విజ్ఞప్తి చేశారు.

### మద్యం మాఫియాపై విచారణ జరిపిస్తాం

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్‌రెడ్డి సాగించిన లక్షకోట్ల మద్యం విక్రయాలపై దర్యాప్తు జరిపించి, ప్రజల ప్రాణాలు తీసిన వారిని శిక్షించడం ఖాయమని రమణారెడ్డి చెప్పారు. ఎంతపెద్ద తలకాయలు ఈ మద్యం కుంభకోణంలో ఉన్నా చంద్రబాబు వదిలి పెట్టరన్నారు. రాష్ట్రంలో అమ్మే బూమ్ బూమ్ బ్రాండ్ బీరే కర్ణాటక, మహారాష్ట్రలోనూ విక్రయిస్తున్నారు.. కానీ ఆంధ్రాలో అమ్మే బీర్లో మాత్రమే హానికారక రసాయనాలున్నాయి.. బ్రాండ్ అదే... కానీ లోపలుండే సరుకే తేడా అన్నారు. రాష్ట్రంలో అమ్మే మద్యం మొత్తం కల్తీ అని, దానివల్ల ప్రాణాలు పోతున్నాయని, ఇదివరకే టీడీపీ ఆధారాలతో సహా ముఖ్యమంత్రిని నిలదీసింది. మేం ఎన్నిసార్లు డిమాండ్ చేసినా మద్యం తయారీ, అమ్మకాలపై విచారణ జరిపించలేదు. దేశంలో ఎక్కడాలేని పిచ్చి మద్యం బ్రాండ్లు అన్నీ ఏపీలో అమ్మిస్తున్నారు. వాక్ ఇన్ స్టోర్ అని పెట్టిన దుకాణాల్లో కూడా మంచి మద్యం దొరకడం లేదు. రాష్ట్రంలో కింగ్‌ఫిషర్ బీర్ అమ్మలేని జగన్.. ఐటీ కంపెనీలు, అంతర్జాతీయ కంపెనీలు తీసుకొస్తారా? ప్రభుత్వం అమ్మే మద్యమంతా జగన్, ఆయన బంధువులు, అతని పార్టీ వారి డిస్టిలరీల్లోనే తయారవుతున్నది. ఆంధ్రాగోల్డ్ ,9 హార్స్, సిల్వర్ స్ట్రైప్స్ ..ఏమిటీబ్రాండ్లని ఆనం ప్రశ్నించారు.

### జగనన్న స్టిక్కర్లు ఇంటింటికీ అంటించి రోజా అనారోగ్యం పాలు

మంత్రి రోజా అక్క జగన్ అమ్ముతున్న మద్యం బ్రాండ్లపై తన టూరిజం శాఖ తరుపున ప్రచారం చేస్తే ఇంకా అమ్మకాలు పెరుగుతాయి. రోజక్కకు ఆరోగ్యం బాగోలేదా.. వైద్యచికిత్స కోసం చెన్నై వెళ్లిందా.. ఏపీలో రజనీ అక్క నిర్వహణలోని వైద్య ఆరోగ్యశాఖ అందించే గొప్ప వైద్యసేవలకు భయపడే రోజా అక్క చెన్నై వెళ్లింది. రోజా అక్క టూరిజం శాఖను అభివృద్ధి చేయడానికి తిరిగితిరిగి, చివరకు పాపం అనారోగ్యం పాలైంది. జగనన్న స్టిక్కర్లు ఇంటింటికీ అంటించి చివరకు చెన్నై ఆసుపత్రిలో చేరింది అని ఆనం ఎద్దేవాచేశారు.

## చైతన్య రథయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**విశాఖపట్నం (చైతన్యరథం):** భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర విశాఖ ఉత్తర శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ కార్యకమానికి మాజీ మంత్రులు కళా వెంకటరావు, బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, విశాఖ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, గాజువాక నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి కొండ్రు మురళి మోహన్, శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవి కుమార్, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండలం మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలంటే ముఖ్యమంత్రికి ఎందుకంత ద్వేషం

- అన్వర్ బాషా అరెస్ట్‌పై నోరు విప్పాల్సిందే
- మానవహక్కుల సంఘానికి, మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- జగన్ ప్రభుత్వంలో 50 ముస్లిం కుటుంబాలపై దాడులు
- 10 మందిని అన్యాయంగా చంపేశారు
- వచ్చే ఎన్నికల్లో ముస్లింలంతా కలిసి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి

- టీడీపీ జాతీయ అధికారప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ -



అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లా మాచర్లలో టీడీపీ మైనారిటీ నాయకుడైన సయ్యద్ అన్వర్ బాషాను బక్రీద్ పండుగకి ముందు రోజు అక్రమంగా అరెస్ట్ చేయడం, పోలీసులే దొంగల్లాగా విద్యుత్ లేకుండా చేసి, అతడిని అదుపులోకి తీసుకోవడం ఎంత వరకు సమంజసమని, ఈ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి నోరు విప్పాల్సిందేనని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ కార్యక్రమాల విజయవంతంలో బాషా కీలకంగా వ్యవహరిస్తున్నాడన్న అక్కసు తోనే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్ట్ చేయించారు.

మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్థానిక పోలీసులు తొత్తులుగా మారి పని చేస్తున్నారు. చట్టప్రకారం వ్యవహరించాల్సిన వారు జగన్మోహన్ రెడ్డి చుట్టాలుగా మారి దళితులు, బీసీలు, మైనారిటీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఎక్కడో కారంపూడిలో 20వ తేదీన జరిగిన సంఘటనకు అన్వర్ బాషాను బాధ్యుడిని చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్వర్ బాషా ఇటీవల టీడీపీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ, వాటిని విజయవంతం చేస్తున్నాడన్న అక్కసు తోనే ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్ట్ చేయించారు. బక్రీద్ పండుగ సందర్భంగా బాషాకుటుంబం సంతోషంగా ఉన్న సమయంలో, అతన్ని అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బాషా పిల్లలు ఏడుస్తున్న దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కలచి వేస్తున్నాయన్నారు.

### జగన్ పాలనలో ముస్లిం మైనారిటీలకు రక్షణ లేదు

జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని నసీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్, ముఖ్యమంత్రి అయిన దగ్గరనుంచీ వారిపైనే కక్ష సాధింపులకు పాల్పడుతూ, దాడులతో వేధిస్తున్నారు. గతంలో వైసీపీ నాయకుల దమనకాండకు నంద్యాలలో నలుగురు సభ్యుల మైనారిటీ కుటుంబం రైలు కిందపడి చనిపోయింది. దాచేపల్లిలో చేయని నేరానికి అలీషా అనే యువకుడిని ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి చితక బాదడంతో సదరు యువకుడు అవమాన భారంతో ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమహేంద్రవరంలో ఒక మైనారిటీ కుటుంబం మొత్తం జగన్ ప్రభుత్వ దుర్మార్గానికి బలైపోయింది. నరసరావుపేట పట్టణంలో స్థానిక పెద్దాయన ముస్లిం సమాజం ఆస్తుల్ని కాపాడే ప్రయత్నంలో, స్థానిక ఎమ్మెల్యే దుర్మార్గానికి బలైపోయాడు. అన్వర్ బాషా అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి ముస్లింలకు సమాధానం చెప్పాలి. లేకుంటే ఈ అంశంపై మానవ హక్కుల సంఘానికి, మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

### జగన్మోహన్ రెడ్డి ఇంతకింత మూల్యం చెల్లించుకుంటారు

జగన్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు రక్షణ లేదని తేలిపోయిందని నసీర్ అహ్మద్ అన్నారు. 4 ఏళ్ల జగన్ పాలనలో 50 ముస్లిం కుటుంబాలపై దాడులు జరిగాయి. 10 మందిని దారుణంగా చంపితే, ఇప్పటి వరకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మదర్సాలు, మసీదులపై దాడిచేసిన వారిపైకూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. తెలుగుదేశం పార్టీకి, ఇతర పార్టీలకు మద్దతు తెలిపే ముస్లిం మైనారిటీలంటే ముఖ్యమంత్రికి ఎందుకంత ద్వేషం? ముస్లింలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేవా.. వారికి నచ్చినట్టు ఉండకూడదా అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిస్ట్ పాలనను ముస్లింలు అర్థం చేసుకున్నారు.

కేసులు, వేధింపులు, దాడులతో ముస్లింలను భయపెట్టాలని చూస్తే జగన్మోహన్ రెడ్డి ఇంతకింత మూల్యం చెల్లించుకుంటాడని నసీర్ అహ్మద్ హెచ్చరించారు. మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఆయన నియోజకవర్గంలోని ముస్లింలే తగిన బుద్ధి చెబుతారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం ముమ్మాటికీ ముస్లింలకు తీరని అన్యాయం చేసింది. వచ్చే ఎన్నికల్లో ముస్లిం సోదరులంతా ఒక్కతాటిపై నిలిచి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారన. టీడీపీప్రభుత్వమే ముస్లిం మైనారిటీల మనోభావాలు గౌరవించి, వారికి రక్షణగా నిలుస్తుందని నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు.

# వైసీపీ ప్రభుత్వంది విధ్వంసకర పాలన

- మాజీ మంత్రి కోండ్రు -



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో విధ్వంసకర పాలనను కొనసాగిస్తూ మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమణలు, దాడులు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు చేపట్టడమే పాలనగా కొనసాగిస్తూ సీఎం జగన్ రెడ్డి నియంత పాలనకు తెరతీశారని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రగతి కోసం ప్రజలకు భరోసా ఇస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ మానిఫెస్టోతో ప్రజలు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్టణం ఉత్తర నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై ప్రసంగించిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్,సీఎం జగన్ అప్పులు చేసి సంక్షేమం అమలు చేయడం కాదు సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని బీసీలను ఆదుకుని, అండగా నిలిచి, అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేస్తామన్నారు.

పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శలు ఘుప్పించారు, విశాఖపట్టణంలో మూడుసార్లు విశాఖ సమ్మిట్ సదస్సులు పెట్టి 16లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.

ఆరు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ తెదేపాదన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి, పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగాయి, వంటగ్యాసు పెరిగింది కరెంటు చార్జీలు పెరిగాయి, కరెంటు కోతలు తీవ్రంగా ఉన్నాయన్నారు,జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో కేవలం విద్వంసం తప్ప ఏం లేదన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలను నట్టేట ముంచారన్నారు. వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు,ప్రజలకు అండగా నిలిచి, సంక్షేమం అభ్యున్నతి వైపు తీసుకెళ్లే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కోండ్రు అన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు వంటి సంస్థల ప్రైవేటీకరణను ఆపడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు,నిరుద్యోగులు రాష్ట్రంలో కోటిన్నరకు పైగా ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి 2లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు, వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్‌ను అమలు చేయడంలో కాని, డిఎస్సీ, గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయిందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుతోనే మళ్లీ స్వర్ణయుగం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,మహిళలు, కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రెట్టింపు ఉత్సాహంతో సాగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర

◆ చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ◆ ఎంపీ కుటుంబానికే రక్షణలేని రాష్ట్రంలో సాధారణ ప్రజలకు ఎలా ఉంటుంది?

◆ ఏపీని 11లక్షల కోట్లు అప్పుల్లోకి నెట్టిన చెత్త రికార్డు జగన్ రెడ్డిదే

**అవినీతి, అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప.. ఉపాధి, అభివృద్ధి ఊసేలేని వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్ అంటూ.. తెలుగుదేశం నేతలు భవిష్యత్‌కు గ్యారెంటీ బస్సు యాత్రల్లో ప్రజలకు పిలుపునిస్తున్నారు. వైసీపీ పాలనలో అన్నివిధాల నాశమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి.. అభివృద్ధి పథంలో నడిపించాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య బస్సుయాత్ర శుక్రవారం రాష్ట్రంలో రెట్టింపు ఉత్సాహంతో సాగుతున్నాయి.**

**జోన్ -1** శుక్రవారం విశాఖ ఉత్తర నియోజవర్గం పరిధిలో బస్సుయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ... మినీ మేనిఫెస్టోను ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని, రాష్ట్రంలో పెద్దఎత్తున అరాచకాలు, దోపిడీలు సాగుతున్నాయన్నారు.. విశాఖ రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, వైసిపి వచ్చాక విశాఖలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. జగన్, విజయసాయి రెడ్డిల ఆశీస్సులతోనే వైసీపీ పేటియం బ్యాచ్, భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. టిడ్కో లబ్దిదారులను పక్కనపెట్టి తమ అనుచరులకు ఇచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు లిస్టులు మార్చేసి నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారు. ఏపి ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిందన్నారు. ఈ ఆపద నుంచి రాష్ట్రం బైటపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అకాంక్షించారు.



**అరాచకాలకు, భూ మాఫియాలకు అడ్డాగా విశాఖ : గంటా శ్రీనివాసరావు**

ప్రశాంతమైన విశాఖ నగరం వైసీపీ పాలనలో అరాచకాలకు, భూ మాఫియాలకు, కిడ్నాప్‌లకు అడ్డాగా మారిందన్నారు. విశాఖలో ఎంపి కుటుంబసభ్యులనే కిడ్నాప్ చేశారంటే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఎన్ఆర్‌ఐలు విశాఖకు రావాలంటే భయపడుతున్నారని, జగన్ హయాంలో ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. టిడిపి మినీ మ్యానిఫెస్టోతో వైసిపిలో వణుకు మొదలైందని, టీడీపీ సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకం కాదని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడుకు సంపద సృష్టించడం తెలుసు అని, జగన్ కి సంపద సృష్టించడం తెలియదన్నారు. అందుకే ప్రభుత్వ ఆస్తులు అమ్మి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

**దోచుకోవడమే పనిగా పెట్టుకున్న జగన్ : యనమల రామకృష్ణుడు**

విశాఖలో రెండు రకాల సెటిల్మెంట్‌లు జరుగుతున్నాయని, ఒకటి శాంతియుత జీవనానికి ఇక్కడికి వచ్చి సెటిల్ అయ్యేవారు కొందరైతే, ఇక్కడ ప్రజలను దోచుకోడానికి సెటిల్మెంట్లు చేసే వారు మరోకరన్నారు. ప్రజలను భయపెట్టి లాక్కోవడానికి జరిగే సెటిల్మెంట్ చసేవారు కొందరు ఇక్కడ ఉన్నారని, రెండో కోవకు చెందిన వారు జగన్ అతని అనుచరులే ఈ అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. జగన్ దిగిపోయే నాటికి ఏపిలో 11లక్షల కోట్లు అప్పులు పేరుకుపోయే అవకాశం ఉందన్న యనమల రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై సగటున రూ.2 లక్షల అప్పు ఉందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో సహజవనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని, దోచుకున్న సంపదను తిరిగి రికవరీ చేసుకుని తీరుతామని యనమల పేర్కొన్నారు. జగన్ రెడ్డి సీఎం కాకముందే లక్షల కోట్లు దోచేశారని, సీఎం అయ్యాక దోచుకున్న మొత్తం మూడున్నర లక్షల కోట్లకు పైగా ఉంటుందన్నారు. ప్రజలనుంచి దోచుకున్న మొత్తాన్ని ఇడుపులపాయ వద్ద దాచుకుంటున్న జగన్.... ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయాలని చూస్తున్నారని అన్నారు. జగన్ అతని అనునాయూలు దోచుకున్న మొత్తాన్ని కూడా టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటే కక్కిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు లాంటివి అని తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు రూ.3 వేలు అందిస్తామన్నారు. జగన్ పాలనలో పేదల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుందని, వారి ఆర్థిక స్తోమత పెంచే మార్గాలను టీడీపీ చూపిస్తోందన్నారు. ఆదాయం సరిపోక అప్పుల్లో మునిగిపోయే పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టేక్కించాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలపై పడిన అప్పులభారాన్ని తొలగించడమే కాకుండా... పొదుపు చేసుకునే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకొస్తామన్నారు. జగన్ స్కాలర్ షిప్పులు తొలగించి ఆమొత్తాన్నే అమ్మ ఒడిగా ఇస్తున్నాడు. ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో భారీ భూదోపిడీకి పాల్పడ్డారు. అన్ని అరాచకాలకు అడ్డుకట్ట పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని యనమల వెల్లడించారు.

**జగనన్న ఇళ్ల పట్టాలు పెద్ద మోసం : బండారు సత్యనారాయణ మూర్తి**

జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో ఇస్తోన్న ఇళ్లు పంపిణీ పెద్ద మోసమని, మారుమూల ప్రదేశంలో ఒక సెంటు స్థలంలో ఇళ్లు ఇవ్వడం కేవలం మభ్య పెట్టడానికే అని మాజీ మంత్రి బండారు సత్యనారారయణమూర్తి వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమం పేరుతో చేస్తోన్న అప్పులు... తిరిగి ప్రజలపై వేస్తూ రాష్ట్రాన్ని హెూల్ సేల్ గా దోచుకుంటున్నారని మండిపడ్డారు. మోసపూరిత జగన్ రెడ్డి కుటిలప్రయత్నాలను ప్రజలు గ్రహించాలని సత్యనారాయణ మూర్తి కోరారు.

**నిత్యావసరాల ధరలు అకాశన్నంటుతున్నాయి : కొండ్రుమురళి**

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు అకాశన్నంటుతున్నాయని, నాలుగేళ్ల వైసీపీ పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని మాజీ మంత్రి కొండ్రుమురళి వ్యాఖ్యానించారు. ప్రజలపై భారాలు అధికంగా మోపి ప్రజల్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ల్యాండ్, శాండ్, మైన్, వైన్ నుంచి ఆదాయాన్ని గుంజుకుంటున్నారని, సొంత పార్టీ ఎమ్మెల్యే లు సైతం జగన్ అపాయింట్మెంట్ లభించిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఐటి కంపెనీలు వస్తే... జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కిటిగా తరలిపోతున్నాయన్నారు. రాబోయే దసరాకి పూర్తి స్థాయిలో మేనిఫెస్టో విడుదల చేస్తామని కొండ్రు మురళి స్పష్టం చేశారు.

15లో





చైతన్యరథం

# రెట్టింపు ఉత్సాహంతో సాగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర



(14వ పేజి తరువాయి)

**ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని ముంచేశారు : కూన రవికుమార్**

ఒక్క ఛాన్స్ అని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నారని, పులివెందుల పాలెగాళ్లు వచ్చి భూములు దోచుకుంటున్నారని టీడీపీ నేత కూన రవికుమార్ మండిపడ్డారు. పేద వాడికి సెంటు పట్టా అని సెంటిమెంట్‌తో డ్రామాలుడుతున్నారని అన్నారు. నేను పేదవాడినని పదేపదే చెబుతున్న జగన్.... దేశంలోనే ధనిక సీఎంగా ఏవిధంగా ప్రకటించబడ్డారో చెప్పాలన్నారు. జగన్ దోచుకున్న దానిలో పేదలకు ఇచ్చింది అవగింజంత మాత్రమేనని, మంత్రి అమర్‌నాథ్ మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో అరాచకం పెరిగిపోవడంతో ప్రజలు ఆపదలో ఉన్నారని, మంత్రులు కాదన్నారు. ఇంట్లో ప్రతి పిల్లవాడికి అమ్మఒడి ఇస్తానని నమ్మించి కోతలు పెట్టిన జగన్... 97 శాతం అమలు చేశానని గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందన్నారు. స్కూలు పిల్లల ముందు పవన్ కల్యాణ్ పెళ్లిళ్ల గురించి మాట్లాడటం జగన్‌లోని కుసంస్కారాన్ని బయట పెట్టిందన్నారు. సాక్షి ఛానల్, సాక్షి పేపర్ నాది కాదని చెబుతున్న జగన్.... భారతీరెడ్డిని కూడా తన భార్య కాదంటారేమోనని ఎద్దేవా చేశారు.

**కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు : మాజీ మంత్రి కళా వెంక్రటావు**

మద్యపాన నిషేదం చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యాన్ని తయారు చేయిస్తున్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని కేంద్ర హెూమ్ మంత్రే స్వయంగా చెబుతున్నారంటే రాష్ట్రంలో పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. జగన్ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమీ జరగడంలేదన్నారు. విశాఖ నగరంలో దొంగలు పడ్డారని, పులివెందుల జే గ్యాంగ్ భారీగా విశాఖ సంపదను దోచుకుంటున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాసిన జగన్ ప్రభుత్వం... ప్రజలు బతకలేని పరిస్థితులు కల్పించారు. యువగళం పాదయాత్రతో లోకేష్ ఉదయించే సూర్యుడిలా ప్రకాశిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు.

విశాఖ ఉత్తర నియోజవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ బస్సు యాత్రలో పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, బండారు సత్యనారాయణమూర్తి, కొండ్రు మురళి, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు, టీడీపీ నేతలు గండి బాబ్జి, కోళ్ల లలితకుమారి, పీలాగోవింద సత్యనారాయణ, శ్రీకాకుళం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వర్ రావు, ఎండీ నజీర్, చిక్కాల విజయబాబు, గంటా నూకరాజు, పైలా ముత్యాల నాయుడు, తోట రత్నం, కొయలాడ వెంకటేష్, అప్పారావు, పలిశెట్టి అప్పన్న, సనపల వరప్రసాద్, వాసుపల్లి రాజు, కోట నరేష్, ఇతలపాక సుజాత, బొడ్డేటి మోహన్,అనసూరి మధు, సత్య తదితరులు పాల్గొన్నారు.

**జోన్-2 పరిధిలో**

తెలుగుదేశం మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా చైతన్య రథయాత్ర అనపర్తి నియోజకవర్గంలో శుక్రవారం నాడు నిర్వహించారు. రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అళ్ళ గోవింద్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. రంగంపేట, దొంతమూరు, బలభద్రపురం, బిక్కవోలు, గొల్లలమామిడాడ మీదుగా పెద్దాడ వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాడలో నిర్వహించిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యనమల మాట్లాడుతూ... నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదనే కాదు ప్రజా సంపదను కూడా దోచుకుని రాష్ట్ర భవిష్యత్తును జగన్ నాశనం చేశాడని ఆయన విమర్శించారు. తిరిగి ఏపీని తీర్చిదిద్దడం కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పారు. డబ్బుతో రాజకీయం చేయాలని చూస్తున్న జగన్ రెడ్డికి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

సంక్షేమం ముసుగులో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం సంక్షోభం సృష్టిస్తోందని యనమల మండిపడ్డారు. పేదరిక నిర్మూలన కోసమే టిడిపి సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. సమాజంలో ప్రధాన వర్గాలైన యువత, మహిళలు, రైతుల ఆర్థిక ప్రగతి కోసం ఈ మినీ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని తెలిపారు. వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు, కంపెనీలు రాక, ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం వల్ల యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని అన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితిని మన రాష్ట్ర యువత ఎదుర్కొంటున్నారని యనమల విచారం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.3000 భృతి ఇస్తామని, రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. మహిళలకు మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాల గురించి యనమల వివరించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం కోసం అన్నదాత పథకంలో రూ.20 వేలు ఇస్తామన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. ఇది శాంపిల్ మేనిఫెస్టో మాత్రమేనని, దసరా నాటికి అన్ని వర్గాల సంక్షేమానికి హామీలతో పూర్తిస్థాయి మేనిఫెస్టోను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో దోచుకున్న సంపదంతా జగన్ ఇడుపులపాయలో దాచుకున్నాడని, అందుకే రెండు వేల రూపాయల నోట్ల రద్దుకు టిడిపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్నికలలో ధన ప్రలోభాలకు లొంగి ఓటు వేస్తే పేదలు ఇంకా పేదలయిపోతారని హెచ్చరించారు. పేదలు ధనికులుగా మారాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి, బొడ్డు భాస్కర రామారావు రాజకీయ దురంధరులని కొనియాడారు. వారి వారసులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొడ్డు వెంకటరమణ చౌదరి కవల సోదరుల మాదిరిగా టీడీపీ పటిష్టతకు పని చేయాలని కోరారు. రామకృష్ణారెడ్డి ప్రతిభను గుర్తించి ఆయనను చంద్రబాబు రాష్ట్ర సమన్వయ కమిటీలోకి తీసుకున్నారని,

16లో





చైతన్యరథం

# రెట్టింపు ఉత్సాహంతో సాగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర

(15వ పేజి తరువాయి)

రామకృష్ణారెడ్డికి ఉజ్వల భవిష్యత్ ఉందని చెప్పారు. వెంకటరమణ చౌదరి కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఆయన ఎమ్మెల్యే టికెట్ ఆశించారని, కానీ ఇపుడు అంతకంటే పెద్ద పదవి రావచ్చునని చెప్పారు.



**వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం : నిమ్మకాయల చిన రాజప్ప**

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైపోయిన తరుణంలో మన భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని, వైసీపీ వైఫల్యాలపై, అరాచకాలపై నాలుగేళ్లుగా చంద్రబాబు రాజీలేని పోరాటం చేస్తున్నారని మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సిఎం జగన్ ఎన్ని అవరోధాలు కల్పించినా ఎదుర్కొని చంద్రబాబు ప్రజలలోకి వస్తున్నారని, ఆయన వెంట మనమంతా నడిచి వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుండి తాను ఉపముఖ్యమంత్రి వరకూ, టిడిపి పొలిట్ సభ్యునిగా పని చేశానని, టిడిపిలో కష్టించి పని చేసే వారందరినీ చంద్రబాబు తప్పనిసరిగా గుర్తిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి, స్వర్గీయ బొడ్డు భాస్కరరామారావు చేసిన అభివృద్ధిని ఆయన గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బొడ్డు వెంకటరమణ చౌదరి పని చేస్తున్నారని అభినందించారు. వైసీపీ అక్రమాలపై నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న పోరాటాన్ని అభినందించారు.

మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ... వైసీపీ ప్రజా వ్యతిరేక విధ్వంసక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. వ్యవస్థలను జగన్ రెడ్డి తన చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ ఆస్థులు దోచుకుంటున్నారని, ప్రైవేటు ఆస్తులను కబ్జా పెడుతున్నారని అయన అరోపించారు. అనపర్తి నియోజకవర్గంలో వైసీపీ అరాచకాలు తారాస్థాయికి చేరాయన్నారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పోరాట పటిమను ఆయన ప్రశంసించారు.

మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ.. అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అక్రమాలను, అరాచకాలను ఎండగట్టారు. కొండలు తవ్వేయడం, గ్రాసిమ్ పరిశ్రమ నిర్మాణానికి సహకరించి అక్రమార్జనతో రాజమండ్రిలో తన కుమారుడికి ఆసుపత్రి నిర్మిస్తున్నారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి, పెందుర్తి వెంకటేష్, బండారు సత్యానందరావు, బూరుగుపల్లి శేషారావు, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ఆరుమిల్లి రాధాకృష్ణమూర్తి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, తుని టిడిపి ఇంఛార్జి యనమల దివ్య, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శులు శిష్ట్లా లోహిత్, డొక్కా నాథ్ బాబు, బిసి ఫెడరేషన్ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కొవ్వూరు నియోజకవర్గ టిడిపి నాయకులు జొన్నలగడ్డ చౌదరి, కంఠమాల రామకృష్ణ, బూరుగుపల్లి వీరరాఘవులు, జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కందుల రాయుడు, నర్సాపురం పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**జోన్-3 పరిధిలో**

భవిష్యత్ కు గ్యారంటీ "కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో క్రోసురు మండలం పిసపాడు గ్రామం నుంచి బస్సు యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11:30 నిమిషాలకు మొదలైన బస్సు యాత్ర పిసపాడు గ్రామం నుంచి సుమారు 5000 మంది కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యర్రబాలెం గ్రామానికి చేరుకున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎర్రబాలెం గ్రామంలో నిరుపయోగంగా పడి ఉన్న కృష్ణా, పెన్నా నదుల సామాగ్రిని, పెన్నా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద పంపు హౌస్ లను, అనంతరం క్రోసూరు గ్రామంలోని నిర్మించిన మైనర్ ఇరిగేషన్ తాలుకా చెరువును పరిశీలించి, సెల్ఫీ చెలెంజ్ చేశారు. అనంతరం క్రోసూరు గ్రామంలో ఎన్టీఆర్, అంబేడ్కర్ విగ్రహాల కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సాయంత్రం 5 గంటలకు క్రోసూరులోని షాదీఖానలో నాయకులతో సమావేశం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు క్రోసూరు నుంచి భారీ ర్యాలీ తో వేల్పూరు గ్రామానికి చేరుకున్నారు. అచ్చంపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇసుక తవ్వకాల ప్రాంతానికి వెళ్లేందుకు ప్రయత్నించిన టీడీపీ నేతలను అచ్చంపేట చేరుకోగా ఆర్&బి బంగ్లా వద్ద కొత్తపల్లి వెళ్ళే అన్ని దారుల్లో పోలీసులు బారీకేడ్లు పెట్టి అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రాత్రి 8 గంటలకు అచ్చంపేట నుంచి పెదపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ సభా స్థలికి చేరుకున్నారు. అనంతరం భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీ నారాయణ, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఇంచార్జి లు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, చదలవాడ అరవింద్ బాబు, మొహమ్మద్ నజీర్, రాష్ట్ర నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, దారు నాయక్, వెన్నా సాంబశివ రెడ్డి, శలగల రాజశేఖర్, తాత జయప్రకాష్ నారాయణ, భీమినేని వందనా దేవి, అబ్బూరి మల్లీ, మానుకొండ శివప్రసాద్, పూదోట సునీల్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, గుంటూరు తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడాతూ.. ఇసుక దోపిడీకి పెదకూరపాడు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని... కృష్ణా నదిని ఇష్టారీతిన తవ్వేసి ఇతర రాష్ట్రాలకు ఇసుక రవాణా చేస్తున్నారని.. అక్రమార్కుల ధనదాహానికి కృష్ణా నది తీరం బలైపోతోందని అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని కృష్ణా తీరంలో ఇసుక రీచ్‌లు ఎక్కువగా ఉన్నాయని.. కృష్ణా నదీ గర్భంలో బాటలు వేసి మరీ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నదీగర్భంలో భారీ యంత్రాలతో ఎడాపెడా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని... ఒక్కో ఇసుక బండి నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. కృష్ణా నదికి ప్రమాదం పొంచి ఉన్నా యథేచ్ఛగా ఇసుక దోపిడీ జరుగుతోందని.. ఇసుక రేవుల ద్వారా వైకాపా రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడిందని ప్రత్తిపాటి అన్నారు. ఇష్టానుసారంగా నదులను కబళించి ఇసుకను తోడేస్తున్న ఆ తోడేళ్ల గంపు వెనుక ఉన్నది జగన్ కాదా అని ప్రశ్నించారు.

మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర భవిష్యత్ ను మార్చే ఒకే ఒక్క నాయకుడు మన చంద్రబాబు అని యువతకు, మహిళలకు మ్యానిఫెస్టోలో పెద్ద పీట వేశారన్నారు. నియోజకవర్గంలో అధికార వైసిపి నాయకుల దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందనీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ప్రజలకు చెందాల్సిన వనరులను మొత్తం ధ్వంసం చేస్తున్నారని, వైసీపీ నేతలకు ఇసుకే ప్రధాన ఆదాయ వనరుగా మారిందని పేర్కొన్నారు. కృష్ణా తీరం భారీ గోతులకు నిలయంగా మారి ప్రమాదకరంగా పరిణమిస్తోందని అన్నారు. పెదపాలెం గ్రామంలో ఇసుక అక్రమంగా డంప్ చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే ఇసుక భకాసురుడుగా తయారయ్యారు అని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్ల ద్వారా అధికార పార్టీ నేతలకు బుద్ధి చెప్తారన్నారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ... పల్నాడు జిల్లాలో సుమారు 90 వేల దొంగ ఓట్లు కుప్పలు తెప్పలుగా వెలుగులోకి వచ్చాయి. అసలు నివాసం లేని డోర్ నంబర్‌లతో ఏకంగా 150 ఓట్లు గుర్తింపు పొడుతున్నారాన్నారు. పకృతి ప్రసాదించే సహజవనరులైన శ్యాండ్, వైసీపీ ఎమ్మెల్యేలు కొల్లగొడుతున్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయికి నిలయంగా మార్చేశారని డ్రగ్స్, గంజాయి విక్రయాలతో విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నారని జీవి మండిపడ్డారు.

**జోన్ -4**

నెల్లూరు పార్లమెంట్ ఉదయగిరి నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్ ఛార్జ్ బొల్లినేని వెంకటరామారావు మాట్లాడుతూ... ఈరాష్ట్రం సైకో పాలన సాగుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం గంజాయిలో పంటను ప్రభుత్వమే పెంచిపోషిస్తోందని ఆరోపించారు. నెల్లూరులో పేరుకే మంత్రులు ఉన్నప్పటికి ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ప్రజల మనోభావాలు తాకట్టుపెట్టి వైసీపీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు నర్సింహు యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఖంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పి ఛైర్మెన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి బివి.రామారావు , ఎస్సీ సేల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, 8 మండల సర్పంచ్‌లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## 2. అందరికీ వైయస్సార్ ఆరోగ్యశ్రీ

హామీ : కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలు దాటని అందరికీ ఆరోగ్యశ్రీ వర్తింపు

అమలు : ఆరోగ్యశ్రీ పరిధిని కుంటి సాకులతో కుదించారు.

హామీ : వైద్యం ఖర్చు 1000 దాటితే ఆరోగ్యశ్రీ

అమలు : ప్రభుత్వం బిల్లులు చెల్లించక ఆసుపత్రులు సేవలను సక్రమంగా అందించడం లేదు.

హామీ : ఎన్ని లక్షలు ఖర్చయినా పూర్తిగా ఉచిత వైద్యం

అమలు : కోవిడ్‌తో లక్షల కుటుంబాలు అప్పుల పాల్కైతే పట్టించుకోలేదు. ఖర్చుతో కూడిన వైద్య సేవలను ఆరోగ్యశ్రీ కింద అందించడానికి ఆస్పత్రుల నిరాకరణ.

హామీ : ఎక్కడ చికిత్స చేయించుకున్నా ఆరోగ్యశ్రీ

అమలు : రాష్ట్రంలోనే బిల్లులు చెల్లించకపోతే ప్రక్క రాష్ట్రాల వారు ముందుకు రావడంలేదు. కేవలం కొంత మంది జగన్ అనుచరులకే ఈ హామీ ప్రయోజనం.

హామీ : అన్ని రకాల వ్యాధులు, ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పరిధిలోకి

అమలు : కిడ్నీ మార్పిడి, గుండె, రక్త నాళాల చికిత్స, న్యూరాలజీ వంటి ఖరీదైన సమస్యలకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందడం లేదు.

హామీ : చికిత్సానంతర విశ్రాంతి సమయంలో పేషంట్ కుటుంబానికి ఆర్థిక సాయం.

అమలు : అరకొరగా మాత్రమే అందుతున్న సహాయం.

హామీ : కిడ్నీ, తలసేమియా లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురైనవారికి నెలకు రూ.10వేలు పింఛన్

అమలు : సహాయం ఆశించిన వారెందరో చెప్పకుండా.. పలు షరతులతో లబ్దిదారుల సంఖ్యను భారీగా కుదించి, 5 కోట్ల పైగా ఉన్న జనాభాలో కేవలం 9వేల మందికే సహాయం అందిస్తున్నామని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్వాకం.

హామీ : కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వాసుపత్రులు, అవసరం మేరకు డాక్టర్ల నియామకం

అమలు : ప్రైవేటు ఆస్పత్రుల్లో భారీగా పెరుగుతున్న రద్దీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారాసిట్మాల్ వంటి కనీస మందులు దొరకని దుస్థితి ఈ హామీ అమలుకు అద్దం పడుతున్నాయి. భారీ స్థాయిలో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది కొరత. కరోనా సమయంలో వైరస్ బారిన పడిన వారి బాధలు, గాధలు దీనికి సాక్షాత్కారం.




## 3. అమ్మ ఒడి

హామీ : పిల్లల చదువులకు ఏ పేదింటి తల్లి భయపడొద్దు

అమలు : ఒక కుటుంబానికి ఒక్క విద్యార్థికేనని కుదించారు. 84 లక్షల మంది స్కూల్ విద్యార్థులుండగా సగానికే అందుతున్న సాయం.

హామీ : పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తాం

అమలు : దీంట్లో కూడా రూ.2వేలు కోత పెట్టిన జగన్ రెడ్డి. తమ ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ మరుగుదొడ్ల ఏర్పాటు, స్కూళ్ల నిర్వహణ పేరుతో ఈ రెండు వేలు తల్లుల నుండి దోపిడీ.

# ఇసుకాసురుల చెరలో కృష్ణానది..దారులు వేసి మరీ దోపిడి

- నదీగర్భంలో భారీ యంత్రాలతో ఎడాపెడా ఇసుక తవ్వకాలు
- రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి నిలయంగా మార్చేశారు.
- పల్నాడులో టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు.
- మండిపడ్డ టీడీపీ మాజీ మంత్రి ప్రత్తిపాటి



పెదకూరపాడు (చైతన్యరథం) : రాష్ట్రంలో ఇసుకాసురల ఆగడాలకు అడ్డే లేకుండా పోతోందని.. అధికారం అండతో చెలరేగి తవ్వకాలు జరుపుతున్నారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పీసపాడు-ఎర్రబాలెం గ్రామాల మధ్య గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాంతాన్ని పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తప్పుపడుతోన్న నిర్మాణ సామగ్రిని పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. ఇసుక దోపిడీకి పెదకూరపాడు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని... కృష్ణా నదిని ఇష్టారీతిన తవ్వేసి ఇతర రాష్ట్రాలకు ఇసుక రవాణా చేస్తున్నారని... అక్రమార్కుల ధనదాహానికి కృష్ణా నది తీరం బలైపోతోందని అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని కృష్ణా తీరంలో ఇసుక రీచ్‌లు ఎక్కువగా ఉన్నాయని.. కృష్ణా నదీ గర్భంలో బాటలు వేసి మరీ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నదీగర్భంలో భారీ యంత్రాలతో ఎడాపెడా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని... ఒక్కో ఇసుక బండి నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. కృష్ణా నదికి ప్రమాదం పొంచి ఉన్నా యథేచ్ఛగా ఇసుక దోపిడీ జరుగుతోందని.. ఇసుక రేవుల ద్వారా వైసీపీ రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడిందని ప్రత్తిపాటి అన్నారు. ఇష్టానుసారంగా నదులను కబళించి ఇసుకను తోడేస్తున్న ఆ తోడేళ్ల గంపు వెనుక ఉన్నది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు చెందాల్సిన వనరులను మొత్తం ధ్వంసం చేస్తున్నారు.. వైసీపీ నేతలకు ఇసుకే ప్రధాన ఆదాయ వనరుగా మారిందని పేర్కొన్నారు. కృష్ణా తీరం భారీ గోతులకు నిలయంగా మారి ప్రమాదకరంగా పరిణమిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. సహజ వనరులను వైసీపీ ఎమ్మెల్యేలు కొల్లగొడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి నిలయంగా మార్చేశారని... డ్రగ్స్, గంజాయి విక్రయాలతో విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. నరసరావుపేటలో 14 కిలోల గంజాయి పట్టుబడిందని... వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను చెడగొడు తుందని అన్నారు. గంజాయి మత్తులో హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతున్నారని అన్నారు. గంజాయి ఊబిలో చిక్కుకుని యువత జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితి రాకూడదని తెలిపారు. నాసిరకం మద్యం సరఫరాతో కోట్లాది రూపాయలు సంపాదిస్తు న్నారని... రూ.1.05 లక్షల కోట్లలో సగం డబ్బులు తాడేపల్లి ప్యాలెస్‌కే వెళ్లాయని ప్రత్తిపాటి ఆరోపించారు. పల్నాడు ప్రాంతంలో టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో బక్రీద్ రోజు జూలకంటి బ్రహ్మారెడ్డి అనుచరుడు అన్వర్‌బాషాను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని దుయ్యబట్టారు. అన్వర్ బాషాపై 307(హత్యా యత్నం) సెక్షన్ ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నామన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించి.. ఆ సెక్షన్ల కింద కేసు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని.. లేనియెడల ఎస్పీ కూడా బాధ్యుల వుతారని ప్రత్తిపాటి తెలిపారు. వైసీపీ రివర్స్ పాలన లాగే బాధితులపైనే తిరిగి కేసులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

---

# నారాయణను అసెంబ్లీకి పంపించడమే మా లక్ష్యం

- 2024 ఎన్నికల్లో నారాయణను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు




**నెల్లూరు(చైతన్యరథం):** మాజీ మంత్రి నారాయణను వచ్చే 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించే వరకు తాము నిరంతరం కృషి చేస్తామని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా, అభ్యర్థిగా నారాయణ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోడాన్ని హర్షిస్తూ నెల్లూరులో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... వైసీపి నిరంకుశ పాలనలో అన్ని వర్గల ప్రజలు అణిచివేతకు గురైయ్యారని, అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను, మరగుదొడ్డి పన్ను, అక్రమ కేసులు, విద్వాంసపాలనతో దౌర్జన్యాలు, హత్యలు, అత్యచారాలు, దోపిడులతో రాష్ట్రం రావణకాష్టంగా మార్చేశారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి ఉన్న సమయంలో నెల్లూరు నగర రూపురేఖల్ని మార్చిన ఘనత నారాయణకే దక్కుతుందని, స్మార్ట్ సిట్ దిశగా అభివృద్ధి మరియు సంక్షేమ పతకాలతో పరుగులు పెట్టించారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడంతో పాటు, నగరాన్ని సుందరవనంగా మార్చేశారని అన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ అండ్ కో రాష్ట్రంలో అరాచాక పాలనసాగిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. నెల్లూరు నగరాన్ని స్థానిక ఎమ్మెల్యేలు భ్రష్టుపట్టించారని, నగరంలోని పారిశుద్ధ్య పనులు సకాలోం చేపట్టకపోవడంతో కాలనీలన్నీ అధ్వనంగా మారాయన్నారు. ఈ సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో నారాయణ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ఇన్‌చార్జ్ ధర్మవరం గణేష్‌కుమార్, అధ్యకులు ఎనికిపాటీ చెంగయ్య, కల్వకుంట భాస్కర్, మహంకాళి వెంకటరమణయ్య, కోటపాటి రాజ, అద్దంకి చంద్రశేఖర్, రత్నం, సీమకుర్తి వెంకటేశ్వర్లు, మునిశేఖర్, పిల్లా ప్రసాద్, సిద్ధకళాచారి, రమేశ్, చంద్ర టీడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## కేశినేని నానికి వినతిపత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు



**నందిగామ(చైతన్యరథం):** వేదాద్రి -కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులు చేపట్టి నందిగామ ప్రాంత రైతాంగానికి సాగునీటి వసతి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నందిగామ మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని)ని కలసి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు రేపాల మోహన్ రావు, రైతు సంఘం నాయకులు ఎర్రా శ్రీనివాస రావు, చనుమోలు సైదులు, తుమ్మల నాగేశ్వరావు, గుమ్మళ్ళ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 'భవిష్యత్తు గ్యారెంటీ' బస్సు యాత్రను విజయవంతం చేయండి : మాజీ మంత్రి గొల్లపల్లి

- మినిమేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపు



**మల్కిపురం(చైతన్యరథం) :** రాజోలు నియోజకవర్గంలో జులై 13వ తేదీన జరగబోవు 'భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. మల్కిపురం మండలం, కేశనపల్లి గ్రామంలో సర్పంచ్ యెనుముల నాగు ఇంటి వద్ద జరిగిన టిడిపి నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగినమహానాడులో జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 5 జోన్‌లలోను విజయ వంతంగా జరుగుతుందని, అందులో భాగంగా జోన్ 2 లో భాగంగా ఉన్న రాజోలు నియోజకవర్గంలో జులై 13 న నియోజకవర్గ వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యెనుముల నాగు, చెల్లింగి సత్యనారాయణ, గెడ్డం సువర్ణరాజు, ఎంపీపీ కేతా శ్రీనివాస్, అడబాల యుగంధర్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, గుబ్బల శ్రీనివాస్, మొల్లేటి శ్రీనివాస్, గెడ్డం సింహ, బోనం బాబు, ఈలి శ్రీనివాస్, బందెల పద్మ, కాండ్రేగుల భవానీ లావణ్య, కొత్తపల్లి విజయలక్ష్మి, చాగంటి స్వామి, వర్ధినీడి బాబ్జి, పిండి సత్య నారాయణ, మన్నే కొండలరావు, వీరా కర్ణుడు, పితాని సూరి బాబు, కాండ్రేగుల రాము, ఆకుల దుర్గారావు, అడబాల రామ్మూర్తి, అడబాల కనకం, అడబాల వెంకటసూరి, సర్పంచ్ రాపాక అనంద్ కుమార్, భూపతిరాజు రంగరాజు, సాగి సుబ్బరాజు, లంకె శ్రీనివాస్, ముత్యాల నాగన్న, అప్పారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్


- జగ్గయ్యపేటలో నిర్విరామంగా 361 రోజు కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌లో అన్నదాన మహాయజ్ఞం



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 361 వ రొజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యం లో నడుస్తుంది. అన్నా క్యాంటీన్‌కి వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యు లు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు ఉచితంగా భోజనం లభిస్తుంది. అన్న క్యాంటీన్లో 701 మంది కడుపునిండా భోజనం చేశారు. టీడిపి జాతీయ కోశాధికారి,జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, కళ్యాణం మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేళి నాగేశ్వరరావు, కొర్రకూటి సైదులు,షేక్ షరీఫ్, సర్వేపల్లి శ్రీనివాస్, ప్రసాద్, శ్రీకాకుళం హరి, వేట వెంకయ్య, పొట్టబత్తిన రాము, కుంభ కోటి, సూరా సతీష్,మరియు ఎస్.ఎల్.టి స్టాఫ్ మహ ంకాళి సుధాకర్, నరి,సబ్బు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది కాపాడాలని సెల్ఫీ వీడియో

- స్పందించిన ఇంచార్జి కోట్ల సుజాతమ్మ



**ఆలూరు (చైతన్యరథం):** టీడీపీని వీడి వైసీపీలోకి రావాలని లేకపోతే చంపుతామని పురుషోత్తంకు బెదిరింపు. చిప్పగిరి మండలం, కుందనకుర్తి గ్రామ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ కొండా పురుషోత్తం (బోయ) మంత్రి సోదరుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ నారాయణ టీడీపీని వీడి వైసీపీలోకి రాకపోతే చంపుతామంటూ బెదిరించారని, తనకు ప్రాణహాని ఉందని జిల్లా ఎస్పీ, డిఐజి తనను తన కుటుంబాన్ని కాపాడాలని పురుషోత్తం సెల్ఫీ వీడియో విడుదల చేయగా దీనిపై 30-06-2023 న ఇంచార్జి కోట్ల సుజాతమ్మ వెళ్లి జిల్లా ఎస్పీని కలసి పురుషోత్తం సమస్యపై ఎస్పీతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.

## అబ్దుల్ అజీజ్‌తో పి. నారాయణ భేటీ

- జిల్లా రాజకీయ అంశాలతో పాటు, యువగళం పాదయాత్రపై చర్చ.



**నెల్లూరు (చైతన్య రథం) :** టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ నేత పొంగూరు నారాయణ శుక్రవారం నెల్లూరు హరినాథ పురం నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోదరుడు అబ్దుల్ జలీల్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ నారాయణకు పార్టీ కండువా వేశారు. నెల్లూరు జిల్లా రాజకీయ అంశాలతో పాటు యువగళం పాదయాత్రపై వారు చర్చించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాలు గెలిచే లక్ష్యంతో వారి అడుగులు పడుతున్నాయి.

## కోటంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నారాయణ

**నెల్లూరు(చైతన్యరథం):** నెల్లూరు నగర టిడిపి ఇన్చార్జిగా పొంగూరు నారాయణ నియమించడంతో ఆయన మర్యాదపూర్వకంగా శుక్రవారం నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఉన్న కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణన్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అప్యాయంగా పలకరించి ఆతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నెల్లూరు నగర అధ్యక్షుడు మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# టీడీపీ మేనిఫెస్టో పేదలకు వరం

▼ టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు





**మైలవరం(చైతన్యరథం):** మహానాడులో టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో పేదలకు వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. భవిష్యత్తు గ్యారంటీ పై అవగాహన, పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు మైలవరం పట్టణంలో ఆయన పర్యటించారు. అన్న క్యాంటీన్ వద్ద నుండి కార్యక్రమాన్ని ప్రారంభించి కోట వెనుక బజార్, యాదవుల బజార్, సుగాలి తండా, పొందుగల రోడ్డు, ఎస్‌విఎస్ నగర్ మరియు బంద్ ఘర్ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని ప్రజలకు టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అనంతరం టీడీపీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా ఇంట్లో చదువుకున్న పిల్లలకు ఎంత మంది ఉంటే.. సంవత్సరానికి రూ.15 వేలు, యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు, ప్రతి రైతుకు రూ.20వేలు ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, దీపం పథకం కింద సంవత్స రానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి కింద 18 నుంచి 59 సంవత్సరాలు ప్రతి మహిళకు నెలకు రూ.1,500 అందిస్తామన్నారు. వైసీపీ అధికారం లోకి రాగానే అనేక సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందన్నారు. టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శులు రామకృష్ణ (రాంబాబు), గ్రామ, పట్టణ మరియు మండల పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దౌర్జన్యపాలన సాగిస్తున్న వైసీపీ

▲ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య



**నందిగామ(చైతన్యరథం) :** వైసీపీ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదు. దౌర్జన్య పాలన సాగిస్తున్న నేతలను ప్రశ్నిస్తే కేసులుపెట్టడం, భయపెట్టడం పరిపాటిగా మారిందని మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య అగ్రహం వ్యక్తం చేశారు. పెద్దవరం గ్రామం నందు గురువారం నాడు గ్రామస్తులు,మహిళలు మరియు తెదేపా శ్రేణులతో కలిసి రాష్ట్ర టీడీపీ ఆదేశానుసారం "భవిష్యత్తు-గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టో కరప త్రాలను శ్రీమతి తంగిరాల సౌమ్య ఇంటింటికీ పంపిణీ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే.. తెలుగుదేశం పార్టీ "భవిష్యత్తు గ్యారెంటీతోనే" అది సాధ్యమని ఆమె అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో జగన్ రెడ్డి ప్రభుత్వం కరెంటు చార్జీలను ఎనిమిది సార్లు పెంచింది. వాటితోపాటు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచింది. ఏటా ఇంటి పన్నులు పెంచడం తోపాటు చెత్త పై కూడా పన్ను విధించిన చెత్త సీఎం జగన్‌మోహన్‌రెడ్డి.

ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశం అధికా రంలోకి వస్తే అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం గా పాలన కొనసాగుతుంది.ఎన్నికల హామీలు నెరవేర్చ కుండా జగన్ ప్రజలను, యువతను, రైతులనుమోసం చేశారు. ఇలాంటి సైకో పాలనకు చరమగీతం పాడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి.రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు న్యాయం చేయాలన్న చంద్రబాబు తోనే సాధ్యం. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవయ్యాయాయి. ప్రభుత్వ అసమర్ధత, సీఎం బాధ్యతా రాహిత్యం వల్లే అరాచకాలు రాష్ట్రంలో పెరిగిపోయాయి.

## బీసీలను వేధిస్తున్న జగన్ ప్రభుత్వం

▲ వేమగిరిలో యువకుడు ఆత్మహత్యాయత్నం

▲ పరామర్శించిన గోరంట్ల



**రాజమండ్రి(చైతన్యరథం):** తనకు రావలిసిన బాకీ తనకు ఇవ్వాలని అడిగినందుకు తీవ్ర వేధింపులకు గురిచేసి యువకుని ఆత్మహత్య ప్రయత్నానికి కారకుడైన రావిపాటి రామచంద్రరావుపై రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేమగిరికి చెందిన మాజీ ఎంపీటీసీ మట్ట సత్యనారాయణ కుమారుడు మట్టా నాగేంద్రబాబు రావిపాటి వేధింపులతో అత్మహత్యా ప్రయత్నానికి వడిగట్టి రాజమహేంద్రవరంలోని బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, తీసి సాధి కార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి నగర టీడీపీఅధికార ప్రతినిధి మారుకుర్తి రవి యాదవ్ బొల్లినేని ఆస్పత్రిలో నాగేంద్రబాబుని పరామర్శించారు. జరిగిన అన్యాయం గురించి అరా తీశారు.దివంగత మాజీ ఎంపిటిసి మట్టా సత్యనారాయణ వద్ద విలువైన గ్రావెల్ భూమిని కొనుగోలు చేసి రావి పాటి వారికి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నట్లు బాధితుడు నాగేంద్ర బాబు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన గోరంట్ల మాట్లాడుతూ పాము తన పిల్లల్ని తాను తిన్నట్టు వైకాపా నాయకులు వారి నాయకులు, కార్యకర్తల పైన దాడులు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని,ముఖ్యంగా జగన్ ప్రభు త్వం బీసీ కులాల వారిని వేధింపులకు గురిచేస్తున్నారని గోరంట్ల అన్నారు. దీనిపై పోలీసు ఉన్న త అధికారులతో దర్యాప్తు చేయిస్తామని తమకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అయన భరోసా ఇచ్చారు .

## టీడీపీ అధికారంలోకి వస్తే సామాన్యుడికి మేలు

▲ జగ్గయ్యపేట టీడీపీ ఇంచార్జి శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట(చైతన్యరథం):** టిడిపి అధికారంలోకి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో పర్యటించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, బండ్ల బ్లాన్ ప్రకాష్, భూక్యవాచ్యా, చింతలచెర్వు గురవయ్య, కాశినీడి బుజ్జి బాబు, వేల్పుల శ్రీనివాసరావు, యంద్రాతి రామనా ధం,యంద్రాతి వెంకట్రావు, యంద్రాతి దాన య్య, ఆనందరావు, ఏసుపొంగు మళ్ళీ, భూక్యా దుర్గ, మాలావతు సేట్యా, బండ్ల నాగేంద్ర బాబు, దాసరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మైనారిటీల హక్కులు కాలరాస్తున్న జగన్

- బక్రీద్ పర్వదినాన మైనారిటీ నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం
- అన్యాయంగా అరెస్ట్ చేసిన టీడీపీ కార్యకర్త అన్వర్‌ను వెంటనే విడుదల చేయాలి
- మైనారిటీలపై జగన్‌రెడ్డి వైఖరి మార్చుకోకపోతే ఉద్యమిస్తాం
- అక్రమ అరెస్టును నిరసిస్తూ ఉండవల్లి సెంటర్‌లో నిరసన
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, చైర్మన్ ఎం.ఎ షరీఫ్



**మంగళగిరి (చైతన్యరథం) :** మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త సయ్యద్ అన్వర్ బాషాను అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్వర్యంలో తాడేపల్లి పట్టణం ఉండవల్లి సెంటర్‌లో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ షరీఫ్ మాట్లాడుతూ... బక్రీద్ పర్వదినాన మైనారిటీ నాయకుడిని అక్రమంగా పోలీసులు తీసుకు వెళ్లడం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అర్థరాత్రి వేళ వచ్చి హడావిడి చేసి మహిళలు, పిల్లలను భయాందోళనలకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సంబంధం లేని కేసు లో 13వ ముద్దాయిగా అరెస్టు చేయడం దారుణ మన్నారు. ఉద్దేశపూర్వకంగానే అన్వర్ సయ్యద్ బాషాను అరెస్ట్ చేసి కక్ష తీర్చుకున్నారని ఆరోపిం చారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిస్తున్నా యన్నారు. రోజు రోజుకు మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని ప్రతి రోజు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పరిపాలనలో ఏ సామాజిక వర్గానికి రక్షణ లేదని ఎద్దేవా చేశారు. మైనారిటీల హక్కులు కాలరాస్తున్న జగన్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన టీడీపీ కార్యకర్త అన్వర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనార్టీలపై జగన్ వైఖరి మార్చుకోకపోతే అన్నివర్గాల మద్దతుతో తీవ్రంగా ఉద్యమిస్తామని ఎం.ఎ షరీఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ముమ్మడి వీర వెంకట సత్యనారా యణ, తాడేపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వల్లభనేని వెంకట్రావు, దారా దాసు, అమరా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర విజయవంతం చేయండి

- నేటి నుంచి గుంటూరు పార్లమెంట్ పరిధిలో యాత్ర
- పిలుపునిచ్చిన గుంటూరు జిల్లా తెలుగుయువత



**గుంటూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని నేటి నుంచి గుంటూరు పార్లమెంట్ పరిధిలో జరగబోయే భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, 46వ డివిజన్ కార్పొరేటర్ నుకవరపు బాలాజి, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ , మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది కె ఎమ్ హుస్సేన్, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాలతో కలసి భవిష్యత్ గ్యారెంటీ పథకాల వివరాలతో రూపొందిం చిన కరప్రతాలను విడుదల చేశారు. భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్ర ద్వారా వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే మ్యానిఫెస్టోలోని అంశాలైన యువగళం, మహాశక్తీ ,అన్నదాత, ఇంటింటి కి మంచి నీరు,బి సి రక్షణ చట్టం ,పూర్ టు రిచ్ వంటి పథకాలు ప్రజలకు వివరించడ మే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సాయి కృష్ణ పేర్కొన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల భవిష్యత్తు కొరకు రూపొందించబడని భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ వ్యాఖ్యానించారు. నేటినుంచి గుంటూరు పరిధిలోని నిర్వహించే భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లక్ష్యం

⇦ స్వయంగా భోజనం వడ్డిస్తున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం) :** పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ముఖ్య లక్ష్యమని మాజీ మంత్రి సత్తెనపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సత్తెనపల్లిలో టీడీపీ యువ నాయకుడు అబ్బూరు మల్లి ఆధ్వర్యంలో గత 300 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్ ను కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. అనంతరం స్వయంగా పేదలకు భోజనం అందజేశారు. అన్న క్యాంటిన్ నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కన్నా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కాపు కళ్యాణ మండపాలు పూర్తి చేసే సత్తా మీకుందా..?

- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సెల్ఫీ ఛాలెంజ్
- నాలుగేళ్లవుతున్నా ఒక్క రూపాయి ఇచ్చింది లేదు

**కొత్తపేట(చైతన్యరథం):** కొత్తపేట నియోజకవర్గం లో రూ.1.50 కోట్ల నిధులు తో చొప్పెల్ల, అవిడి, అలమూరు గ్రామాల్లో కాపు కళ్యాణ మండపాలు నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ప్రభుత్వం మారి నాలుగేళ్లవుతున్నా జగన్ ప్రభుత్వం రూపాయి నిధులిచ్చి పూర్తి చేయించింది లేదు. ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయకుండా భవన నిర్మాణాలను నీరు గారుస్తుంది. కాపు కళ్యాణ మండపాలు నిర్మాణాలను పూర్తిచేసే సత్తా ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నిస్తున్నా...
ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి కాపు సంక్షేమం, అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



చైతన్యరథం

# జలధార పేరుతో తాగునీటి కష్టాలను తీర్చుతున్న నారా లోకేష్

- సొంత నిధులతో తాడేపల్లి సలాం సెంటర్‌లో తాజాగా రూ.5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్
- ప్రారంభించిన మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ షరీఫ్
- టీడీపీ అధికారంలోకి వస్తే మంగళగిరి ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుంది



**మంగళగిరి (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలో జలధార పేరుతో తాగునీటి కష్టలను తీర్చుతున్నట్లు మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ. షరీఫ్ పేర్కొన్నారు. నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి పట్టణం 6వ వార్డులోని సలాం సెంటర్‌లో రూ.5 లక్షలతో జలధార పేరుతో ఏర్పాటు చేసిన అత్యాధునాతన మినరల్ వాటర్ ప్లాంటును మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ. షరీఫ్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల సలాం సెంటర్ నివాసితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మండలి చైర్మన్ ఎం.ఎ. షరీఫ్ మాట్లాడుతూ తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు సురక్షిత మంచినీరు ఉచితంగా అందించేందుకు నారా లోకేష్ జలధార పేరుతో మొత్తం 4 మినరల్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం వద్ద, దుగ్గిరాల మండలం తాడిబోయిన వారి పాలెం, తాడేపల్లి మదర్ థెరిస్సా కాలనీ, తాడేపల్లి సలాం సెంటర్ వద్ద అత్యాధునాతన మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్లాంట్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్లాంట్ నిర్వహణకు ఆపరేటర్‌ను కూడా నియమించడం జరుగుతుందన్నారు. అధికారంలో లేనప్పటికీ లోకేష్ నియోజకవర్గ ప్రజలకు చేరువగా ఉన్నారని అన్నారు. నారా లోకేష్ గెలిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. మహిళల స్వయం ఉపాధికి కుట్టు మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బళ్లు, టిఫిన్, ఇస్త్రీ బళ్లు అందించడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి రాజధాని కోసం చంద్రబాబు అమరావతిని నిర్మిస్తే మూడు ముక్కల పేరుతో రాజధాన్ని జగన్ నాశనం చేసినట్లు విమర్శించారు. రాజకీయ కక్షతోనే అమరావతిని కాలరాశారన్నారు.

అమరావతిని రాజధానిగానే కాకుండా 13 జిల్లాల అభివృద్ధికి అవసరమైన సంపద సృష్టి, యువతకు ఉపాధి కేంద్రంగా అమరావతిని చంద్రబాబు నిర్మించాలనుకున్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుతో ఈ ప్రభుత్వం ఆడుతోన్న మూడు ముక్కలాటతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని వ్యాఖ్యనించారు. అమరావతినే రాజధానిగా ఉండాలని ఈ సందర్భంగా ఎం.ఎ షరీఫ్ కోరారు. అమరావతిని సాధించుకోవడం కోసం 29 గ్రామాలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ముకుమ్మడిగా టీడీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమన్నారు.

# ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు

- టీడీపీకి బలమైన నియోజకవర్గాల్లో బోగస్ ఓట్లు నమోదు
- నిజాయితీగా ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ములేక ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలు
- జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్నా పారదర్శకంగా ఎన్నికలకు సిద్ధపడాలి
- మన్నవ మోహనకృష్ణ




**గుంటూరు పశ్చిమ(చైతన్యరథం):** ఓటమి భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను అడ్డుపెట్టుకుని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు భారీగా తొలగిస్తున్నారని, ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 10 లక్షల ఓట్లు తొలగించినట్లు లెక్కలు చెబుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటు హక్కును తొలగిస్తూ వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు భారీగా తొలగిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి ప్రతిపక్షాల ఓట్లను, ప్రత్యేకించి తెలుగుదేశం సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఓటర్లకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వాలంటీర్ల ద్వారా ఇష్టానుసారం ఓట్లు తొలగించడం దుర్మార్గమని, పారదర్శకంగా, నిజాయితీగా ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ములేక ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో 38వ బూత్ పరిధిలో 2-14-121 ఇంటి నంబరుతో ఏకంగా 800 ఓట్లు, ఒక కళాశాల డోరు నంబరుతో 46 ఓట్లు నమోదు చేశారని, ఏడాదిన్నర కాలంలో టీడీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గమైన విశాఖపట్నం తూర్పులో ఏకంగా 40 వేల ఓట్లు తొలగించారని, టీడీపీ నేత పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండలో వేలాది ఓట్లు తొలగించారని మోహనకృష్ణ వెల్లడించారు. రాష్ట్రంలో అధికారపార్టీ ఎంత పెద్ద ఎత్తున దొంగ ఓట్ల నమోదు చేస్తున్నదో చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించి ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల నమోదుపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధమైన ఓటు హక్కునే పౌరులకు లేకుండా చేస్తున్న దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్నా ఇలా దొంగమార్గాల్లో గెలవాలనే ఆలోచనలు విడిచి పెట్టి పారదర్శకంగా ఎన్నికలకు సిద్ధపడాలని మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు.

## యువగళం పాదయాత్రకు యార్లగడ్డ సుచిత్ర సంఘీభావం

**నెల్లూరు(చైతన్యరథం):** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న లోకేష్‌కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు టీడీపీ నేతలు లోకేష్‌ను కలిసి తమ సంఘీభావం తెలియజేస్తున్నారు. శుక్రవారం టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర యువగళం పాదయాత్రలో పాల్గొని యువనేతకు తన సంఘీభావం తెలిపారు. అనంతరం పాదయాత్రలో పాల్గొని లోకేష్‌తో కలిసి నడిచారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని, రాష్ట్రం రావణ కాష్టంగా తయారైందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. సైకో పోవాలి-సైకిల్ రావాలనే నినాదంతో జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ప్రజలను సుచిత్ర కోరారు.



## టీడీపీ బస్సు యాత్రతో..

# గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధికార పీఠం కదులుతుంది

- ▼ గంజాయి, గుట్కా, అక్రమరేషన్, మట్టి మాఫియాలతో నరసరావుపేట
- ▼ అవినీతి చక్రవర్తిగా మారిన గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి
- ▼ పత్రికా సమావేశంలో మండిపడ్డ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట(చైతన్యరథం):** నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ బస్సు యాత్ర, టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి సెల్ఫీలతో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధికార పీఠం కదిలి శ్రీనివాస్‌రెడ్డి వెన్నులో ఓటమి భయం పుట్టిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు వ్యాఖ్యానించారు. బస్సుయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు, వైసీపీ ప్రభుత్వంలో దగాపడిన సామాన్య ప్రజలు కూడా వైసీపీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అవినీతికి వ్యతిరేకంగా బస్సు యాత్రకు సంఘీభావం తెలుపుతుండడంతో గోపిరెడ్డి అధికార పీఠం కదిలి వెన్నులో ఓటమి భయం పుట్టిందన్నారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి భవనాల వద్ద సెల్ఫీ ఫోటోలు పెడితేనే ఓటమియంతో గజగజ వణుకుతున్నారని, టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి మొత్తం ప్రజలకు వివరిస్తే గోపిరెడ్డి నియోజకవర్గం వదిలి పారిపోతారని చదలవాడ ఎద్దేవా చేశారు. జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, కళాశాలకు స్థలం కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అని, రూ.35 కోట్లతో కళాశాల భవనాలు నిర్మించింది కోడెల శివ ప్రసాద్‌రావు హయాంలోనని గుర్తు చేశారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి ఒక రూపాయి కూడా కేటాయించకుండా జేఎన్టీయూ అభివృద్ధి గురించి శ్రీనివాసరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జేఎన్టీయూ కళాశాలకు చీకటి యుగం ప్రారంభమైందని తరగతి గదుల మధ్యలో నీళ్లు చేరి చెరువులను తలపిస్తున్నాయన్నారు. కళాశాల బాగుకు శ్రీనివాస్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని చదలవాడ డిమాండ్ చేశారు. టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివాస్ రెడ్డి జేఎన్టీయూ కళాశాల విద్యార్థులకు చేసిన ద్రోహం ప్రపంచానికి తెలిసిందన్నారు. టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని, బస్సు యాత్ర శ్రీనివాసరెడ్డి అధికారానికి అంతిమ యాత్రగా మారిందన్నారు. ఎడ్యుకేషనల్ హబ్‌గా ఉత్తమ పౌరులను రాష్ట్రానికి అందించిన నరసరావుపేటను గంజాయి,గుట్కా వంటి మాదకద్ర వ్యాలను తీసుకొచ్చి నరస రావుపేటను మాదకద్రవ్యాల హబ్‌గా మార్చారని ఇటీవల గుంటూరులో రోడ్డులో చిక్కిన 8 కేజీల గంజాయే అందుకు నిదర్శనమన్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వేల కోట్ల అక్రమ మైనింగ్ చేశారని కోటప్పకొండ, గురవాయిపాలెం, ములకలూరులో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్ అడ్డాలని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్, ఎస్ పికి, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని చదలవాడ ఆవేదన చెందారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు అసలైన లబ్ధిదారుల కాకుండా 400 మంది వైసీపీ గుండాలకు కేటాయించారని దీనిపై లబ్ధిదారులతో కలిసి కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేసి గెలిచామన్నారు. నియోజకవర్గంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గంజాయి, గుట్కా, మట్కా, ఇసుక, మట్టి, అక్రమ రేషన్ బియ్యంతో నరసరావుపేట అవినీతి చక్రవర్తిగా తయారయ్యాడని అరవిందబాబు ధ్వజమెత్తారు.

నరసరా వుపేట నయా నయీం గోపిరెడ్డి శ్రీని వాస్‌రెడ్డిని ఓడించి తిన్న ప్రతి ఒక్క రూపాయిని కక్కిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మాబు, తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీదైన భూమిని కొట్టేసేందుకు మార్కెట్‌ను స్మశానంలోకి మారుస్తారా?

- ▼ పిఠాపురం స్థానిక ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన టీడీపీ నేత వర్మ



**పిఠాపురం (చైతన్యరథం) :** గొల్లప్రోలు టౌన్‌లో ఎన్నో ఏళ్ళుగా ఉన్న మార్కెట్‌ను అక్రమంగా తరలించి స్మశానం వద్ద ఏర్పాటు చేయడం దుర్మార్గమని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న మార్కెట్‌ను సంప్రదాయాలకు విరుద్ధంగా ఎందుకు తరలించాల్సి వచ్చిందో చెప్పాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యంతోనే మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చెరువును పూర్తిగా మట్టితో పూడ్చి మార్కెట్‌ను తరలిస్తున్నారని అన్నారు. కోట్లు విలువ చేసే భూమిని తన వారికి కట్టబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే టౌన్ మార్కెట్ ను ఊరికి దూరంగా స్మశానం దగ్గరకు మార్చుతున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఉన్న మార్కెట్‌ను తరలించి చిన్నకారు వ్యాపారుల జీవనాన్ని దెబ్బతీయడం దుర్మార్గమన్నారు. మార్కెట్ తరలింపుకు ఎట్టి పరిస్థితిలో ఒప్పుకునేది లేదని, స్మశానం వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు, చికెన్, కూరగాయలు కొనుకునే దుస్థితి ఈ వైసీపీ ప్రభుత్వం కల్పించడం దారుణమన్నారు. వైసీపీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఒక మాఫియా డాన్‌గా మారారని, చెరువులు తవ్వి మట్టి వ్యాపారం, బొందు ఇసుక తవ్వి ఇసుక వ్యాపారం చేసి కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. మార్కెట్‌లో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న వారిని, అక్రమంగా తరలించి తనవర్గం వారికి మార్కెట్ భూముల్ని కట్టబెట్టేందుకు స్కెచ్ వేశారని వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ట్రిబ్యునల్‌కి వ్యతిరేకం చెరువుల్ని పూడ్చివేయడం దారుణమని, కమిషనర్‌కి అన్ని తెలిసినా అధికార పార్టీ నేతలకు వత్తాసు పలకడం సరైంది కాదన్నారు. గొల్లప్రోలు టౌన్ మార్కెట్ తరలించేందుకు చేపట్టిన చర్యలను వెంటనే రద్దు చేయాలని లేదంటే పెద్దఎత్తున అందోళన చేపడతామని వర్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనల్ని మనం కాపాడుకోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : తోయక జగదీశ్వరి

**కురుపాం (చైతన్యరథం):** పేద,మధ్యతరగతి,చిన్న సన్నకారు రైతులు, వ్యాపార రంగాలు రోడ్డున పడిన పరిస్థితుల నుండి, మనని మనం రక్షించుకునేందుకు గాను తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని టీడీపీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ పంచాయతీ పరిధిలోగల చాపరాయి జంగిడిభద్ర, కప్పకల్లు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తదనుగుణంగా ప్రజల్లో పార్టీ బలోపేతం కోసం ఈ కార్యక్రమం ప్రారంభించడమైనదని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన పేద, మధ్యతరగతి,చిన్న సన్నకారు రైతులు, వ్యాపార రంగాలు రోడ్డున పడిన పరిస్థితుల నుండి, మనని మనం రక్షించుకునేందుకు గాను తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గుమ్మలక్ష్మి పురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్రావు, యూనిట్ ఇంచార్జ్‌లు అడ్డాకుల నరే ష్, చిన్న, మండల తెలుగు మహిళ ఆరుద్రమ్మ, జానకి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## రాష్ట్రంలో బడుగు-బలహీన వర్గాలకు

# గుర్తింపునిచ్చింది తెలుగుదేశం

▼ తెలుగుదేశంపార్టీ నాయకుల వెల్లడి



**కర్నూలు(చైతన్యరథం):** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు నిచ్చింది తెలుగుదేశంపార్టీ ఒక్కటేననీ జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు వెల్లడించారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బి.టి. నాయుడు, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూర్ ఇన్చార్జి అకెపోగు ప్రభాకర్ ఏర్పాటు చేసిన పత్రికా మరియు మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బి.టి. నాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె. అచ్చెన్నాయుడు కర్నూలు పార్లమెం ట్ పరిధిలోని పార్టీ పెద్దలంతా కలిసి ఏకాభిప్రా యంతో కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా బి.టి. నాయుడుకి, రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శిగా సోమిశెట్టి వెంకటేశ్వర్లుకి అవకాశం కల్పించారని అందుకు వారికి ధన్యవాద ములు తెలియజేస్తూ, తమకు ఈ పదవులను అప్పగించడంలో తమ పేర్లను ఏకగ్రీవంగా సమ్మతించినందుకు జిల్లా పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పెద్దలు తనపై నమ్మకంతో పార్లమెంట్ ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారందరి సహకారంతో పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో రానున్న రోజులలో 7 అసెంబ్లీ స్థానాలు, 1 పార్లమెంట్ స్థానాన్ని తెలుగుదేశం పార్టీని గెలిపించి, పార్టీకి పూర్వవైభవం తీసుకొని వచ్చేందుకు కృషిచేస్తాననీ తెలియజేశారు.వారు ముగ్గురు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,,శే,, శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించిన మొదటిలోనే రాష్ట్రంలో అత్యున్నతమైన పదవులను బి.సి, బడుగు సామాజిక వర్గముల వారికి కట్టబెట్టారని, ఇందుకు ఉదాహరణ కర్నూలు జిల్లా నుండి శ్రీ కె.యి. కృష్ణమూర్తికి ప్రాధాన్యత కల్పించారనీ గుర్తుచేశారు. వారి తర్వాత పార్టీ బాధ్యతలు స్వీకరించినటు వంటి శ్రీ నారా చంద్రబాబునాయుడు పార్టీ నియమావళిలోనే బడుగు బలహీన వర్గాల వారికి 50% అవకాశాలను కల్పించేలా రూపొందించి అందుకు అణుగుణంగా పార్టీలోనే కాక అధికార పదవులలో కూడా ఉపముఖ్య మంత్రి పదవిని కె.యి. కృష్ణమూర్తి ఆర్థిక మంత్రిగా యనమల రామక్రిష్ణుడు, బలహీనవర్గాల శాఖ మంత్రిగా కె.అచ్చెన్నాయుడు న్యాయ శాఖను కొల్లు రవీంద్ర వంటి వారికి ఇచ్చి గౌరవించారనీ, అలాగే బి.సిగా తనకు రెండు పర్యాయములు పార్లమెంటు పోటీ చేసేందుకు, అలాగే ఎమ్మెల్సీగా అవకాశం వచ్చిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ వల్ల మాత్రమేననీ పునరుద్ఘాటించారు. వై.సి.పి. వారు పిల్లికి బిక్షం పెట్టినట్లు 56 కార్పోరేషన్ పదవులిచ్చి, నిధులు, విధులు లేకుండా వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని తెలిపారు. వై.సి.పి. ప్రభుత్వంలో ఎంపీ కుటుంబీకులను కిడ్నాప్ చేస్తేనే దిక్కుమొక్కులేదనీ, అంతేకాక రాష్ట్రంలో ఏఒక్కరు కూడా వ్యాపారాలు చేసుకునే పరిస్థితిలేదనీ, ఇక సామాన్య ప్రజలకు రక్షణలేకుండా పోయిందనీ తెలిపారు. వై.సి.పి. ప్రభుత్వం వచ్చాకా రాష్ట్రంలో హత్యలు, మానభంగాలు, హత్యాచారాలు వై.సి.పి. వారికి దినచర్యలో భాగమైపోయాయనీ,ఈ దుర్మారా గమైన పాలనకు బుద్ధి చెప్పాలంటే 2024 ఎన్నికల్లో ఓడించి తిరిగి చంద్రబాబునాయుడుని అధికారంలోకి తీసుకొని రావాలని అయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. నాగేంద్రకు మార్, సోమిశెట్టి నవీన్, దాశెట్టి శ్రీనివాసులు, కె.యి. జగదీష్, మహేష్నయుడు, ప్రభాకర్‌యాదవ్, పెరుగు పురుషోత్తమరెడ్డి, కె.మహేష్ గౌడ్, సంజీవలక్ష్మి, కె. పరమేష్, సత్రం రామక్రిష్ణుడు, కె. చిన్నవెంకట స్వామి, పి. రవికుమార్, డి. జేమ్స్, పి. చిన్న మారెన్న, బి. ఈశ్వరయ్య ,పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## ఏ మాత్రం నాణ్యతలేని జగనన్న ఇళ్లు

▼ నిర్మించిన కొద్దిరోజులకే శిథిలావస్థకు చేరుకోవడం దారుణం

▼ ప్రభుత్వంపై మండిపడ్డ బడేటి చంటి



**ఏలూరు (చైతన్యరథం):** జగన్ తన మానసపుత్రిక అని చెబుతున్న జగనన్న ఇళ్లు.. లబ్ధిదారులకు ఏమాత్రం ఉపయోగం లేకుండా ఉన్నా యని, ఏమాత్రం నాణ్యత లేకుండా నిర్మిస్తున్న గృహాలు చిన్నపాటి వర్షాలకే కూలి పోతున్నాయని ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం లక్ష్మీపురం గ్రామం నందు జగనన్న కాలనీల స్థితిగతులను పరిశీలించడానికి వెళ్లిన అయన... అక్కడ నిర్మిస్తున్న ఇళ్లను చూసి ఆశ్చర్యపోయారు. ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడంతో అవి కూలిపోతున్నాయని అన్నారు. జగనన్న కాలనీ పేరుతో ఖాళీ స్థలాల పట్టాలు ఇవ్వడంతో పాటు... ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఒక్కొక్క లబ్ధిదారుడి నుంచి రూ.35,000/- డ్వాక్రా సంఘాల ద్వారా వసూల్ చేశారని మండిపడ్డారు. నాణ్యతలేని కట్టడాలు అసంపూర్తిగా నిర్మించడం వలన ఇప్పటికే కొన్ని కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు.

ప్రభుత్వం ఏలూరు ప్రజలకు ఎక్కడో దూరంగా లక్ష్మీపురం గ్రామంలో ఇళ్ల స్థలాలు కేటాయించడంతో లబ్ధిదారులు అక్కడ నివాసం ఉండేందుకు ఇష్టపడం లేదన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను పేదలకు వెంటనే అందించాలని బడేటి చంటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న యరపతినేని

▼ ప్రమాదవశాత్తు మృతి చెందిన వైసీపీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన గురజాల మాజీ ఎమ్మెల్యే



**పల్నాడు(చైతన్యరథం):** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యరగాని కోటేశ్వం రావు "భవిష్యత్తు గ్యారెంటీ - బస్సు యాత్ర" సందర్భంగా బ్రాహ్మణ పల్లిలో ఏర్పాటు చేసిన విందు భోజనం చేసే సమయంలో ప్రమాదవశాత్తు వేడి సాంబార్ గిన్నెలో పడి చనిపోయిన ఘటన అందరికీ తెలిసిందే. వాస్తవానికి యరగాని కోటేశ్వరరావు వైసీపీ కార్యకర్త. అయినప్పటికి అతని మృతిపై గురజాల టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చలించిపోయారు. చనిపోయిన వ్యక్తి వైసీపీ పార్టీకి చెందిన వాడైన ప్పటికి ఇక్కడ చూడాల్సింది వ్యక్తిని కానీ పార్టీనీ కాదని మృతిని కుటుంబాన్ని ఆదుకోవడంలో యరపతినేని చూపించిన చొరవ ఎంతో ప్రసంశనీయమని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మృతి కుమారుడు మీడియాతో మాట్లాడుతూ... తన తండ్రి ప్రమాదవశాత్తూ సాంబార్ గిన్నెలో పడి మరణిస్తే, ఆ మరణాన్ని కూడా కొంత మంది వైసీపీ నాయకులు తమ నీచ రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రమాదవశాత్తూ తీవ్రగాయాలపాలైన తన తండ్రిని యరపతినేని శ్రీనివాసరావు దగ్గరండి వైద్యశాలకు తరలించి అన్నీ తామై చూసుకున్నారని, నేరుగా వైద్యశాలకు వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పారని అన్నారు. తన తండ్రి చనిపోయిన విషయం తెలుసుకుని స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారని, మా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారని వెంకటేష్ తెలిపారు. వైసీపీ కార్యకర్తగా ఉన్న తన తండ్రి చనిపోయినా ఇంతవరకు ఆ పార్టీ నాయకులు కనీసం కన్నెత్తి చూడలేదని, పైగా మాపై ఆరోపణలు చేయడం బాధాకరమని మృతిని భార్య కోటేశ్వరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల్లో తిరిగితే ప్రజలు కష్టాలు తెలుస్తాయి

▼ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై మండిపడ్డ టీడీపీ నేత సుబ్బారెడ్డి



**డోన్(చైతన్యరథం):** డోన్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే రోడ్లు అన్నీ మోకాల లోతు నీళ్లు నిలిచిపోవడంతో రాత్రుళ్లు ఇళ్లలోకి పాములు, తేళ్లు విషపూరిత క్రిమికీటకాలు వస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నా అధికారులు గానీ, మంత్రి గానీ ఇంత వరకు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు, కరెంటు చార్జీలతో పాటు చెత్త పన్ను, మరుగుదొడ్డి పన్నులు ఇలా అన్ని విధాలుగా భారాలు మోపుతున్నా అందుకు తగ్గ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ప్రజల కష్టాలు పట్టించుకోక పోయినా బుగ్గనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడం దురదృష్టకరమని, ఎక్కడో అభివృద్ధి చేశానని చెప్పుకోవడం కాదని, ఒకసారి శ్రీరామ్ నగర్ కాలనీకి వస్తే కాలనీ వాసుల సమస్యలు తెలుస్తాయన్నారు. కాలనీవాసులు రాత్రి సమయం లో అనారోగ్యం భారినపడి ఆసుపత్రికి వెళ్ళాలన్నా కష్టంగా ఉందని, అసలు కాలనీలో ఉన్నామా లేక ఎదైనా ద్వీపంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతుందన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఏ రోజు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, ప్రజల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయన్నారు. ఉన్న రోడ్లను వెడల్పు చేసి పబ్లిసిటీ చేసుకోవడమేకానీ ప్రజల కష్టాలు ఆర్థికమంత్రి బుగ్గనకు పట్టడం లేద న్నారు. వారం రోజుల్లో అధికారులు సమస్యలను పరిష్కరించాలని లేదంటే టీడీపీ తన సొంత నిధులతో కాలనీల్లో రోడ్లు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ. రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలి

▼ టీడీపీ జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గం కాకుపల్లికి వస్తున్న సందర్భంలో రూరల్‌కు సంబంధించిన సోషల్ మీడియా టీం చక్కటి సమన్వయంతో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నెల్లూరు రూరల్ సంబంధించిన సోషల్ మీడియా నేతలు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు, మూడు, నాలుగు తేదీల్లో సోషల్ మీడియా సభ్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి వారికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అన్ని సామాజిక మాధ్యమాల్లో నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించిన వార్తలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం సోషల్ మీడియాకు టీ షర్టులను పంపిణీ చేశారు.

## ఓటర్ వెరిఫికేషన్ పక్కగా జరగాలి

- నియోజకవర్గ శ్రేణులకు నిమ్మక జయకృష్ణ సూచన



**పాలకొండ (చైతన్యరథం) :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పక్కగా జరగాలని, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన విషయాలపై నియోజకవర్గ పరిధిలోని సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లకు అవగాహన ఉండాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ సూచించారు. శుక్రవారం నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొఖలింగం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, సీనియర్ నాయకులు నిమ్మక నాగేశ్వరావు, సర్పంచ్ బిడ్డిక నిలయ్య, సవర సోదంగి, 53పంచాయతీల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కల్యాణ వెంకన్న సేవలో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**చంద్రగిరి (చైతన్యరథం):** చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో కొలువై ఉన్న కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శించుకున్న అచ్చెన్నాయుడు కానుకలు హుండీలో వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే భవిష్యత్తు గ్యారెంటీ

- గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం -



**పాణ్యం (చైతన్యరథం):** టీడీపీతోనే భవిష్యత్తు గ్యారెంటీ అని, 2024లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాణ్యం నియోజకర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో రెండవ రోజు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

# వైసీపీ అరాచక పాలనతో భారీగా పెరిగిన నిరుద్యోగ సమస్య



**- జాబ్ కావాలంటే బాబు రావాలి**

**- జాబ్ ఎక్కడ కంసమామ పోస్టర్ ఆవిష్కరించిన బొండా ఉమామహేశ్వరరావు**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఏపీలో నిరుద్యోగ సమస్య భారీగా పెరిగిందని, ప్రభుత్వ టెర్రరిజానికి భయపడి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీకి రావడం లేదని, ఫలితంగా చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేక ఇబ్బందులకు పాల్పడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక జాబ్ లెస్ క్యాలెండర్ ఇచ్చారని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం టీఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఫీజు ఎక్కడ కంసమామ అనే పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... జగన్ పాలన విద్యా వ్యవస్థ సర్వనాశనమైందని, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయన్నారు. అవసరమైనన్ని ప్రభుత్వ ఇంజనీరింగ్,డిగ్రీ కళాశాలలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మెగా డిఎస్సీ నిర్వహిస్తాన్న జగన్... విద్యార్థులను మోసం చేసిన జగన్ ప్రభుత్వం... పిజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథకాన్ని నిలిపివేయడం దారుణమన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన డబ్బులు రాక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని, ఫీజులు చెల్లించకుండా విద్యార్థుల డిగ్రీలతో ఆటలాడుతున్న వైసీపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఆంధ్రప్రదేశ్ లోని యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వింజమూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర



**వింజమూరు (చైతన్యరథం):** వింజమూరు మండల కేంద్రంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ జీ.రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి రథయాత్ర ప్రారంభమైనది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే రామారావు ఖమ్మం విజయరామరెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. భవిష్యత్తుకు భరోసా గురించి ఇంటింటికి కరపత్రాలతో వివరించారు. అనంతరం బత్తిని వారి పల్లి గ్రామంలో భవిష్యత్తుకు భరోసా రథయాత్ర కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## జగ్గయ్యపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ

**- జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీరాం తాతయ్య**



జగ్గయ్యపేట (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గం మండలం కేంద్రంపైన గరికపాడు, అనుమంచిపల్లి కాలనీ గ్రామంలో పర్యటించిన టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి వివరించారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ



**- వైసీపీ పాలనలోనే అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిగాయి**

**- గూడూరు పరిధిలో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలి**

**- గూడూరు పట్టణ టీడీపీ నాయకులు ధ్వజం**

**గూడూరు (చైతన్యరథం):** అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండే వైసీపీ నాయకులు లోకేష్ దిష్టి బొమ్మను దహనం చేయడం సిగ్గుచేటని గూడూరు పట్టణ టీడీపీ నాయకులు దుయ్యబట్టారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ అక్రమాలకు, అవినీతికి ముందుండే మీ వైసీపీ నాయకుల మా లోకేష్ బాబు గురించి మీరా మాట్లాడేది అని మండిపడ్డారు. నాడు గూడూరు మండలంలో కాంద్ర గ్రామంలో టోరు తిప్ప ఉండేది, నేడు అది మీ గ్రావెల్ మాఫియా దెబ్బకి కనుమరుగైందన్నారు. 35వేల యూనిట్లు తవ్వకాలకు మీకు అనుమతులు ఉంటే, మీరు అధికారం అడ్డం పెట్టుకొని లక్షల యూనిట్లు దోచుకున్నారు. స్థానికంగా ఉండే ఎస్సీ ఎస్టీలు ప్రశ్నిస్తే వారి మీద అక్రమ కేసులు పెట్టారు. ఇచ్చిన అనుమతులకు మించి మట్టినితవ్వి కోట్లు సంపాదించుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద గ్రావెల్ మాఫియా ఈ గూడూరులోనే జరిగిందని విమర్శించారు. సిబిఐ ద్వారా విచారణ చేస్తే మీరు చేసిన అక్రమాలన్నీ బయటికి వస్తాయని, మీకు దమ్ముంటే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు కూడా ఈప్రభుత్వం ఎన్ని అక్రమాలకు,అవినీతికి పాల్పడ్డాయో గుర్తించి రాబోయే సార్వత్రా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కోనసాగుతుంది



**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో రాక్షస పాలన రాచరిక పాలన కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని త్వరలో సాగనంపాలని టీడీపీ నేతలు తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో టీడీపీ ఇతర పార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు ఆందోళన నిరసన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కళ్లకు గంతలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ.. జగన్ సర్కారు 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 57,188 కోట్ల రూపాయల భారాన్ని మోపి విద్యుత్ వినియోగదారుల నడ్డి విరిచారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను మోటార్లకు బిగించి రైతులకు ఉరితాళ్లుగా మార్చారని మండిపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. జగన్ సర్కార్‌ను త్వరలో సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు.

చైతన్యరథం

# మెట్రోరైల్లో ప్రధాని మోదీ



ఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం మెట్రో రైలులో ప్రయాణించి ఢిల్లీ యూనివర్సిటీకి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, తన మెట్రో ప్రయాణంలో యువ ప్రయాణికులతో తాను జరిపిన సంభాషణల గురించి వివరించారు. మీతో స్నేహితులు ఉన్నప్పుడు క్యాంపస్‌కు రావడం సరదాగా ఉంటుంది. ఇద్దరు స్నేహితులు ఇజ్రాయెల్ నుండి చంద్రుని వరకు.. ప్రపంచంలోని ప్రతిదాని గురించి మాట్లాడుతారు. మీరు ఏ సినిమా చూశారు .. ఆ వెబ్ సిరీస్ బాగుంది. ఆ రీల్ చూశావా లేదా.. ఈ విధంగా చర్చకు సంబంధించిన అంశాలు ఎన్నో.. అదో పెద్ద సముద్రం అని మోదీ చమత్కరించారు. అందుకే నేను ఈ రోజు ఢిల్లీ మెట్రోలో నా యువ స్నేహితులతో మీలాగే కబుర్లు చెప్పుకుంటూ ఇక్కడికి వచ్చాను అన్నారు.

## గుండె పగిలిపోయింది

### మణిపూర్‌లో బాధిత ప్రజలను కలిసిన తర్వాత రాహుల్ వ్యాఖ్యలు



ఇంఫాల్ (మణిపూర్):మణిపూర్‌లో హింసాకాండ కారణంగా బాధిత ప్రజలను కలుసుకున్నప్పుడు తన గుండె పగిలిపోయిందని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం అన్నారు. మణిపూర్‌లో హింస కారణంగా కుటుంబ సభ్యులను, ఇళ్లను కోల్పోయిన వారి కష్టాలను చూడటం, వినడం హృదయ విదారకంగా ఉంది. ప్రతి సోదరుడూ, చెల్లి , బిడ్డ సాయం కోసం ఎదురుచూస్తున్నారు అని తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘర్షణతో బాధపడుతున్న మణిపూర్‌కు ఇప్పుడు అవసరమైన అత్యంత ముఖ్యమైన విషయం శాంతి. మన ప్రజల జీవితాలు, జీవనోపాధికి భద్రత కల్పించడం. అందరి ప్రయత్నాలూ ఆ లక్ష్యం దిశగానే సాగాలని రాహుల్ పేర్కొన్నారు. ఇలా ఉంటే మణిపూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఇంఫాల్‌లో భావసారూప్యత కలిగిన 10మంది పార్టీ నాయకులు,యునైటెడ్ నాగా కౌన్సిల్ (యుఎన్‌సి) నాయకులు, పౌర సమాజ సంస్థల సభ్యులతో కూడా సమావేశమవుతారని మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కైషమ్ మేఘచంద్ర తెలిపారు. రాహుల్ గాంధీ బాధిత కుటుంబాలందరినీ కలుసుకుంటారు. సహాయ శిబిరాలను సందర్శించిన తర్వాత ఇంఫాల్‌కు తిరిగి వస్తాడు. ఇంఫాల్ హోటల్‌లో పౌర సమాజ సంస్థ నాయకులు, యునైటెడ్ నాగా కౌన్సిల్ నాయకులు, 10 భావాలు కలిగిన రాజకీయ పార్టీలు మరియు మహిళా నేతలతో సమావేశమవుతారు. శాంతి స్థాపన కోసమే రాహుల్ ఇక్కడకు వచ్చారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పర్యటన 2వ రోజు మణిపూర్‌లోని మోయిరాంగ్‌లోని సహాయ శిబిరాలకు వెళ్లారు. అంతకుముందు గురువారం, రాహుల్ గాంధీ మణిపూర్‌లోని చురచంద్‌పూర్‌లో జాతి హింసాకాండ బాధిత ప్రజలను కలిశారు. కాగా బాధితులను కలవకుండా అధికారులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులుఆరోపించారు. మొయిరాంగ్‌లో సహాయ శిబిరాలను సందర్శించేందుకు అధికారులు అనుమతించలేదని చెప్పారు. కాగా మణిపూర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం గురించి కిందరు విలేకరులు ప్రశ్నించగా, ఇక్కద రాజకీయ అంశాలపై తాను వ్యాఖ్యానించనని రాహుల్ గాంధీ అన్నారు. నేను ఎటువంటి రాజకీయ వ్యాఖ్య చేయడానికి ఇక్కడకు రాలేదు. ఈ విషయాలపై నేను ఇక్కడ వ్యాఖ్యానించను. నేను ఇక్కడ త్వరగా శాంతి తిరిగి రావాలని కోరుకుంటున్నాను" అని ఆయన అన్నారు. సంఘర్షణతో బాధపడుతున్న రాష్ట్రంలో శాంతి కోసం విజ్ఞప్తి చేస్తూ, రాహుల్ గాంధీ జోడించారు.

## గ్యాంగ్‌స్టర్ అతాక్ భూమిలో పేదలకు ప్లాట్లు

### లబ్ధిదారులకు అందించిన యూపీ సీఎం

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అతిక్ అహ్మద్ నుండి అంతకు ముందు స్వాధీనం చేసుకున్న భూమిలో పేదల కోసం నిర్మించిన 76 ఫ్లాట్‌లను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద ఈ ఫ్లాట్లను నిర్మించారు. ఈ నెల ప్రారంభంలో లాటరీ ద్వారా కేటాయించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఒక్కో ఫ్లాట్‌లో 41 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెండు గదులు, వంటగది, మరుగుదొడ్డి ఉన్నాయి. ఫ్లాట్‌ల కోసం 6,000 మందికి పైగా ప్రయాగ్‌రాజ్ డెవలప్‌మెంట్ అథారిటీకి దరఖాస్తు చేసుకున్నారు. వీరికి కేటాయింపు లాటరీ ప్రక్రియలో ఫ్లాట్లు కేటాయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతై 2017కి ముందు రాష్ట్రంలో పేదలు, వ్యాపారులు, ప్రభుత్వ సంస్థల భూమిని మాఫియా నాయకులు లాక్కునేవారు. అప్పుడు పేదలు నిస్సహాయంగా చూసేవారు. ఇప్పుడు మనం అదే భూమిలో పేదలకు ఇళ్లను నిర్మిస్తున్నాము. ఈ మాఫియాల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నాం. ఇది ఒక పెద్ద విజయం అన్నారు. కనీసం 100 క్రిమినల్ కేసులను ఎదుర్కొన్న అతిక్, అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్ లను ఈ ఏడాది



ఏప్రిల్‌లో, ప్రయాగ్‌రాజ్‌లో వైద్య పరీక్షల కోసం తీసుకువెళుతుండగా కాల్చి చంపబడ్డారు. ఆ సమయంలో వారు ఉత్తర ప్రదేశ్ పోలీసుల అదుపులో ఉన్నారు. ఈ ఘటనకు కొద్ది రోజుల ముందు అతిక్ కిడ్నాప్ కేసులో దోషిగా తేలటంతో యావజ్జీవ కారాగార శిక్ష పడింది.

## రాజీనామాకు సిద్ధమైన మణిపూర్ సీఎం

### అభిమానులు, ప్రజల ఒత్తిడితో వెనక్కి తగ్గిన వైనం



న్యూఢిల్లీ: రెండు నెలలుగా జాతుల వైరంతో చెలరేగిన హింసతో అతలాకుతలమవుతున్న మణిపూర్‌లో పరిస్థితిని అదుపు చేయటంలో విఫలమైన ఆరాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ రాజీనామాకు సిద్ధపడి,శుక్రవారం చివరి నిమిషంలో అభిమానులు, ప్రజల ఒత్తిడితో తన మనసు మార్చుకున్నారని సీనియర్ మంత్రి ఒకరు పేర్కొన్నారు. రాజీనామా లేఖతో బీరేన్ సింగ్ గవర్నర్ బంగ్లాకు బయలుదేరారు, అయితే ఆయన నివాసం వెలుపల అభిమానులు, భారీగా ప్రదర్శన నిర్వహించి రాజీనామా చేయవద్దని కోరటంతో వెనుతిరిగి వచ్చారని మంత్రి చెప్పారు. వందలాది మంది మహిళలు సింగ్ నివాసం దగ్గర గుమిగూడి మానవ హారాలను ఏర్పాటు చేసి, ఆయన రాజీనామా చేయడం తమకు ఇష్టం లేదని నినాదాలు చేశారు. దీంతో ఆయన రాజీనామా సిద్ధం చేసుకున్న రాజీనామా లేఖను చించి వేశారని ఆ మంత్రి చెప్పారు.

## తాజా హింసలో ముగ్గురు మృతి

మణిపూర్‌లో గతరెండు రోజుల్లో చెలరేగిన హింసాకాండలో ఒక పోలీసు కానిస్టేబుల్ సహా ముగ్గురు వ్యక్తులు మరణించారు. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లాలోని హరోథెల్ గ్రామంలో సాయుధదుండగులు కాల్పులు జరిపారు. దీనికి ప్రతి స్పందనగా, పరిస్థితి చేయిదాటకుండా నిరోధించడానికి సమీపంలోని దళాలను సమీకరించినట్లు సైన్యం తెలిపింది. సైన్యం ప్రకటన ప్రకారం,సాయుధ గుంపుదాడిలో హెడ్‌కానిస్టేబుల్ లెంగ్లామ్ డిమ్‌ంగెల్‌తో సహా మరో ఇద్దరు దుండగులు మృతిచెందారు. గత 24గంటల్లో రాష్ట్రంలోని పలుప్రాంతాల నుంచి 17ఆయుధాలు, భారీగా మందుగుండు సామాగ్రి,10బాంబులు స్వాధీనంచేసుకున్నట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. బుధవారం కక్చింగ్ జిల్లాలో ఎనిమిది ఆయుధాలు,రెండు బాంబులు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



చైతన్యరథం

# రష్యాకు పెద్ద మిత్రుడు : ప్రధాని మోడీకి పుతిన్ ప్రశంసలు

మాస్కో: భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యాకు పెద్ద మిత్రుడు అని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభివర్ణించారు మరియు ఆయన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం దేశ ఆర్థిక వ్యవస్థపై నిజంగా ఘనమైన ప్రభావం చూపిందన్నారు.

రష్యాకు చెందిన ఏజెన్సీ ఫర్ స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ (ఏఎస్ఐ) మాస్కోలో నిర్వహించిన ఒక సదస్సులో గురువారం వ్లాదిమిర్ పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని మా పెద్ద స్నేహితుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాలా సంవత్సరాల క్రితం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై నిజంగా ఆకట్టుకునే ప్రభావాన్ని చూపింది. బాగా పని చేస్తున్న విధానాలను అనుకరించడం మంచిదే అని రష్యా అధ్యక్షుడు చెప్పినట్లు ఆ దేశ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. పాశ్చాత్య దేశాల ఆంక్షల కారణంగా రష్యా కంపెనీల వ్యాపార అవకాశాల కోసం భారత్‌పై పుతిన్ ఆశాభావంతో ఉన్నారు. మా కంపెనీలు తమ



ఉత్పత్తులను మరింత సమర్ధవంతంగా మార్కెట్ చేయడంలో సహాయపడటానికి సరైన అవకాశాలను చూపించాల్సిన బాధ్యత తమ పైనే ఉందని పుతిన్ అన్నారు. స్థానిక తయారీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి సమర్థవంతమైన నమూనాను రూపొందించినందుకు భారత నాయకత్వానికి ఘనత ఇస్తూ, మా ఉత్పత్తులను ఆధునికంగా, మరింత సౌకర్యవంతంగా, క్రియాత్మకంగా మార్చడం" గురించి ఆలోచించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దేశీయ వ్యాపార అభివృద్ధికి పారిశ్రామిక, ఉత్పత్తి రూపకల్పన ఒక ముఖ్యమైన వనరుగా మారాలని అధ్యక్షుడు పుతిన్ అన్నారు. రష్యా కిరాయి సైనిక బృందం పుతిన్‌కు వ్యతిరేకంగా స్వల్పకాలిక సాయుధ తిరుగుబాటును ప్రారంభించిన తర్వాత, అధ్యక్షుడు పుతిన్ బహిరంగ సమావేశానికి హాజరవటం ఇదే తొలిసారి. ఇలా ఉంటే రష్యా భద్రతా మండలి కార్యదర్శి నికోలాయ్ పత్రుషేవ్ .. తిరుగుబాటు తర్వాత దేశంలోని తాజా పరిణామాలపై భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు గురువారం వివరించారు.

## కార్మికుల సమ్మెతో జెనీవా విమానాశ్రయంలో 59 విమానాలు రద్దు

జెనీవా: వేసవి పర్యాటక సీజన్ ప్రారంభంలోనే కార్మికుల సమ్మె కారణంగా జెనీవాలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం 59 విమానాలు రద్దు చేయబడ్డాయి. నాలుగు గంటలపాటు విమానాశ్రయంలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీని కారణంగా సుమారు 8,000 మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కొత్త వేతన విధానానికి గురువారం ఎయిర్‌పోర్టు బోర్డు ఆమోదం తెలపడంతో సిబ్బంది సమ్మెకు పిలుపునిచ్చారు. అధికారిక గణాంకాల ప్రకారం జనవరి, మే మధ్య దాదాపు 68 లక్షల మంది ప్రయాణికులు ఈ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో వేలాది మందిని తొలగించిన తర్వాత సిబ్బంది తక్కువగా ఉన్నందున విమానయాన రంగం ప్రయాణికుల సంఖ్యను పెంచుకోవటానికి పలు చర్యలు తీసుకుంటోంది.

## యువకుడి హత్యపై ఫ్రాన్స్‌లో ఆగని నిరసనలు

**600 మంది అరెస్టు, 250 మంది పోలీసులకు గాయాలు**



పారిస్: ఒక యువకుడిని పోలీసు హత్య చేయడంతో చెలరేగిన హింసాత్మక నిరసనలలో వరుసగా మూడో రోజు ఆందోళనకారుల దాడుల్లో 249 మంది పోలీసులు గాయపడ్డారు. గురువారం రాత్రి ఫ్రాన్స్ మొత్తమ్మీద పోలీసులు 667 మందిని అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎక్కువ మంది 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయసువారే. నిరసనకారులు అనేక నగరాల్లో పోలీసులతో ఘర్షణ పడ్డారు. పాఠశాలలు, దుకాణాలు, బ్యాంకులను తగలబెట్టారు. అశాంతిని అణిచివేసేందుకు ఎలైట్ రైడ్, జిఐజిఎన్ విభాగాలతో సహా 40,000 మంది అధికారులను మోహరించినట్లు అంతర్గత మంత్రి గెరాల్డ్ దార్మానిన్ తెలిపారు. భారీ భద్రతా మోహరింపు ఉన్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. నిరసనకారులు మార్సెయిల్‌లోని టౌన్ హాల్‌లు, లైబ్రరీలు, ప్యారిస్‌కు ఉత్తరాన ఉన్న సీన్-సెయింట్-డెనిస్ డిపార్ట్‌మెంట్ వంటి మున్సిపల్ భవనాలను లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలోని వీడియోల్లో దేశవ్యాప్తంగా దగ్ధమవుతున్న భవనాలు అనేకం కనిపించాయి. తూర్పు నగరమైన లియోన్‌లో ఒక ట్రామ్‌ను కూడా దగ్ధం చేశారు.

పారిస్‌కు పశ్చిమాన ఉన్న నాన్‌టెర్రేలో 17 ఏళ్ల నహెల్‌ను ట్రాఫిక్ సిగ్నల్ వద్ద పోలీసులు కాల్చి చంపటంతో,దీనికి నిరసనగా ఫ్రాన్స్‌లో గత మూడు రోజులుగా హింసాకాండ ప్రజ్వరిల్లుతోంది. ఈ హింసాకాండ దరిమిలా అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ బ్రస్సెల్స్ పర్యటనను రద్దు చేసుకుని అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల్లో ఇది రెండో అత్యవసర సమావేశం కావటం గమనార్హం.

# కెనడాలో కార్చిచ్చు కష్టాలు

మాంట్రియల్: కెనడాలో ఈ వేసవి ప్రారంభం నుండి మొదలైన కార్చిచ్చుతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే దట్టమైన అడవి మంటల పొగ కారణంగా గాలిలో నాణ్యత బాగా తగ్గిపోతోంది. తూర్పు కెనడాలోని ప్రధాన నగరాలు చాలా రోజులుగా భారీ వాయు కాలుష్యాన్ని ఎదుర్కొంటున్నాయి. పిల్లలు, ముసలివాళ్లను ఇంటి లోపలే ఉండాలని అధికారులు సూచించారు. మాంట్రియల్‌లో సమ్మర్ డే క్యాంప్‌కు నాయకత్వం వహిస్తున్న మారియన్ హీలీస్ మాట్లాడుతూ తన సంరక్షణలో ఉన్న పిల్లలు చాలా రోజులుగా లోపల ఉన్నందున మానసికంగా దెబ్బతినే పరిస్థితి వస్తోందన్నారు. పొగ, వర్షం మధ్య, పిల్లలకు కొంచెం కష్టంగా ఉందని ఆమె చెప్పింది, గాలి నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ 10 నిమిషాల పాటు పిల్లలను బయటకి తీసుకొచ్చినట్లు చెప్పింది. పలు ప్రాంతాల్లో రెండు రోజుల్లో రెండవ సారి, పొగ కారణంగా క్రీడా మైదానాలు , బహిరంగ కొలనులను మూసివేయవలసి వచ్చింది. మంటలు 600 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్నప్పటికీ పొగ మాత్రం సుదూర ప్రాంతాలకు



వ్యాపిస్తోంది. భవనాలను పొగ కమ్మేస్తోంది. రోజుల తరబడి సూర్యుడు కనబడటం లేదు. గాలి నాణ్యత సూచిక హానికరమైన - చాలా హానికరమైన మధ్య ఊగిసలాడుతుందని అధికారులు చెబుతున్నారు. చాలా రోజులపాటు ఇంట్లోనే ఉండిపోయిన తర్వాత, 14 ఏళ్ల మారిన్ విక్ చివరకు బయటకు వెళ్లి.. గాలి నాణ్యత భయంకరంగా ఉంది, పొగ కారణంగా నడవడం కూడా కష్టంగా ఉంది. మనమేదో వలలో చిక్కుకున్నట్లు అనిపిస్తోంది.. అని చెప్పాడు. దేశ రాజధాని ఒట్టావాలో పొగ కారణంగా పదడుగుల దూరంలో కూడా అసలేమీ కనపడని పరిస్థితి నెలకొంది. మామూలుగానే కెనడాలో ఆస్తమా వ్యాధి బాధితులు ఎక్కువ. ఇప్పుడీ పొగ కారణంగా వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. ఆస్తమా కెనడా అనే స్వచ్ఛంద సంస్థకు ఇటీవల వస్తున్న ఫోన్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోవటం గమనార్హం.


మహిళలారా ఆలోచించండి..
భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ
మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
4 ఏళ్ళలో,
3 సార్లు ఆర్టీసీ
చార్జీలు పెంచి,
మహిళల పై
భారం మోపాడు